తెలంగాణ
TELANGANA MUCHATLU
ముచ్చట్లు
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

వరంగల్ | గురువారం-24- ఏప్రిల్ 2025 | సంపుటి : 2 | సంచిక : 334 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in



## ఉగ్రవాదానికి భారత్ తలొగ్గదు..


**వారిని వదిలిపెట్టబోం: అమిత్ షా**

**శ్రీనగర్ (తెలంగాణ ముచ్చట్లు):**

జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయినవారికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా నివాళులర్పించారు. బుధవారం ఉదయం శ్రీనగర్‌కు చేరుకున్న అమిత్ షా.. పుష్పగుచ్ఛం సమర్పించి వారికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఎక్స్ ఖాతాలో ఆయనొక పోస్ట్ ఉంచారు. భారమైన హృదయంతో పహల్గాం ఉగ్రదాడి మృతులకు నివాళులు.

మిగతా 2లో..

## త్వరలో గట్టి జవాబిస్తాం.. ఉగ్రవాదులకు రాజ్‌నాథ్ వార్నింగ్



**న్యూఢిల్లీ, (తెలంగాణ ముచ్చట్లు)**

పహల్గాం ఉగ్రదాడి ఘటనపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదులు, వారి వెనుక ఉన్న శక్తులను విడిచిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. దేశానికి వ్యతిరేకంగా కుట్ర పన్నుతున్న వారిని ఉపేక్షించేది లేదని, త్వరలోనే భారత్ గట్టి జవాబిస్తుందని హెచ్చరించారు.

మిగతా 2లో..

# మొదలైన ఉగ్ర వేట

**పర్యటన అర్థాంతరంగా ముగించుకుని.. వెనక్కి మళ్లుతున్న టూరిస్టులు**

**జీవనోపాధిపై ప్రభావం..ఆటోడ్రైవర్లు ఆవేదన ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు అండ**

**శ్రీనగర్ (తెలంగాణ ముచ్చట్లు):**

ముంబైలో 2008లో జరిగిన మారణహోమం తరువాత పహల్గాంలో మంగళవారం జరిగిన ఉగ్రవాద ఘటన భారత్‌ను ఉలిక్కిపడేలా చేసింది. అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం కావడానికి కాస్త ముందుగా నలుగురు సాయుధ ముష్కరులు 26 మంది టూరిస్టులను పహల్గాంలో పొట్టనపెట్టుకోవడంతో సాయుధ బలగాలు అప్రమత్తమయ్యాయి. ఈ మారణహోమానికి కారకులైన ముష్కరులను మట్టుపెట్టేందుకు పెద్దఎత్తున గాలింపు చర్యలు చేపట్టాయి. వేలాది మంది సాయుధ పోలీసులు, భద్రతా సిబ్బంది జమ్మూకశ్మీర్‌ను జల్లెడ పడుతున్నారు. పలు చోట్ల చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని, అమానుష దాడికి పాల్పడిన ముష్కరులను మట్టుబెట్టి, బాధితులకు న్యాయం చేసేందుకు బలగాలు పూర్తి స్థాయిలో దృష్టిసారించాయని ఇండియన్ ఆర్మీ ఒక ప్రకటనలో తెలిపింది.

పహల్గాం దాడులు తప పనేనంటూ అంతగా ప్రాచుర్యంలో లేని కశ్మీర్ రెసిస్టెన్స్ మిలిటెంట్ గ్రూప్ ప్రకటించుకుంది. 85,000 మందికి పైగా బయటవ్యక్తులు (ఔట్ సైడర్స్) కశ్మీర్ ప్రాంతంలో స్థిరనివాసం ఏర్పరచుకోవడం ద్వారా డెమోగ్రాఫిక్ మార్పులు చోటుచేసుకుంటున్నాయని మిలిటెండ్ గ్రూప్ సామాజిక మాధ్యమాల్లో అసంతృప్తి వ్యక్తం చేసింది.

మిగతా 2లో..







## సింధు జలాల ఒప్పందం నిలిపివేత

**శ్రీనగర్ (తెలంగాణ ముచ్చట్లు):**

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భద్రతా కమిటీ (CSS) సమావేశం తీవ్రంగా ఖండించింది. ఉగ్రదాడులో మృతులకు సంతాపం తెలిపింది. ఉగ్రదాడికి ప్రతిగా కీలక నిర్ణయాలు తీసుకుంది. 1960లో కుదిరిన ఇండస్ వాటర్ ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్టు ప్రకటించింది.

మిగతా 2లో..



# పదేళ్లకుపైగా పార్టీకి సేవ చేసినవారికే చాన్స్

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు):**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) పూర్తి స్థాయిలో ప్రక్షాళన కానుంది. రాష్ట్ర కార్యవర్గం నుంచి జిల్లా, బ్లాక్, మండల, గ్రామ స్థాయిల్లోని అన్ని పార్టీ పదవుల్లో కొత్త వారిని నియమించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించింది. ఇందుకోసం మూడు దశల్లో సమావేశాలు నిర్వహించి, అభిప్రాయసేకరణ ద్వారా సంస్థాగత నిర్మాణాన్ని చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించింది. పార్టీ పదవుల నియామకంలో కొన్ని షరతులను కూడా ఖరారు చేసింది. 65 ఏళ్లు దాటినవారికి బ్లాక్, మండల, గ్రామ స్థాయి అధ్యక్ష పదవులు ఇవ్వరాదని, ఆ పదవుల్లో యువకులను నియమించాలని నిర్ణయించింది. ఈ మేరకు బుధవారం గాంధీభవన్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పార్టీ పరిశీలకుల సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ దిశానిర్దేశం చేశారు.

మిగతా 2లో..



# కుంభమేళా తరహాలో రజతోత్సవం

- కాంగ్రెస్, బీజేపీ రెండూ ఒక్కటే
- 8 ప్లస్ 8 ఉన్నా తెచ్చింది సున్నా
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**పెద్దపల్లి, (తెలంగాణ ముచ్చట్లు) :**



కుంభమేళా తరహాలో తెలంగాణలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహించనున్నదని, ఇది యావత్ భారత దేశంలోనే చరిత్రాత్మకం కానున్నదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.

మిగతా 2లో..

# జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్: కేటీఆర్

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు):**

తెలంగాణలో కష్టం అనే మాట వినబడితే.. బాధితులకు అండగా నిలబడేది గులాబీ జెండా ఒక్కటేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల రామారావు అన్నారు. బుధవారం ఎల్కతుర్తితో పర్యటించిన ఆయన.. బీఆర్ఎస్ రజతోత్సవ సభా ఏర్పాట్లను పర్యవేక్షించి మీడియాతో మాట్లాడారు.

ముందుగా.. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం వద్ద జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి బీఆర్ఎస్ నేతలంతా నివాళులర్పించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ ప్రజల్ని రెచ్చగొట్టడానికో, ప్రభుత్వ వ్యతిరేకతను పెంచడానికి కాదని.. 25 వసంతాలు పూర్తి చేసుకున్నందున జరుపుకొనే వేడుక మాత్రమేనని తెలిపారాయన.



ఇక్కడ 1,250 ఎకరాల్లో సభా స్థలం ఉండగా.. వెయ్యి ఎకరాలు పార్కింగ్ కోసం కేటాయించాం. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే ఏ ఒక్కరికీ ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలూ ఏర్పాటు చేస్తున్నాం.

మిగతా 2లో..

## నేటి నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు**

పాఠశాలలకు వేసవి సెలవులు గురువారం నుంచి ప్రారంభంకానున్నాయి. బుధవారం అన్ని పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు.

మిగతా 2లో..



## అఘోరీకి షాక్ ఇచ్చిన సంగారెడ్డి జైలు అధికారులు

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు):**

చీటింగ్ కేసులో అరెస్టయిన అఘోరీకి సంగారెడ్డి జైలు అధికారులు షాక్ ఇచ్చారు. ఆడ, మగ తేలకుండా ఏ బ్యారక్‌లోనూ ఉంచలేమంటూ అధికారులు తేల్చి చెప్పారు. అఘోరీని తిరిగి పంపించిన సంగారెడ్డి జైలు అధికారులు.. లింగ నిర్ధారణ జరిగితే గాని ఇక్కడ ఉంచుకోలేమని స్పష్టం చేశారు.

మిగతా 2లో..




## తెలంగాణ ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల టైం టేబుల్ విడుదల

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు):**

నిన్ననే ఇంటర్ ఫలితాలు ప్రకటించిన తెలంగాణ ఇంటర్ బోర్డు.. తాజాగా ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు షెడ్యూల్ విడుదల చేసింది. మే 22 నుంచి 29వ తేదీ వరకు ఉదయం, మధ్యాహ్నం వేళల్లో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ప్రథమ ఇంటర్, మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు ద్వితీయ ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి

మిగతా 2లో..



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# మొదలైన ఉగ్ర వేట

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారంనాడు తాము ఎవరిపై దాడి చేశామో ఆ టూరిస్టులు సాధారణ టూరిస్టులు కాదని, భారత భద్రతా ఏజెన్సీలతో ముడిపడిన వ్యక్తులని పేర్కొంది.

**పర్యటన అర్థాంతరంగా ముగించుకుని..**

కాగా, పహల్గాం మారణహోమానికి బాధ్యులైన వారిని ఎట్టి పరిస్థితిల్లోనూ వదలిపెట్టే ప్రసక్తి లేదని ప్రకటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన సౌదీ అరేబియా పర్యటనను అర్థాంతరకంగా ముగించుకుని బుధవారం ఉదయం న్యూఢిల్లీకి చేరుకున్నారు. విమానాశ్రయం వద్దే జాతీయ భద్రతా సలహాదారు, విదేశాంగ మంత్రి, ఇతర సీనియర్ అధికారులతో సమావేశమయ్యాయి. బుధవారం సాయంత్రం భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీతో కూడా మోదీ సమావేశం కానున్నారు.

**వెనక్కి మళ్లుతున్న టూరిస్టులు**

పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం పలువురు పర్యాటకులు తిరుగు ప్రయాణానికి సిద్ధమవుతున్నారు. ఇందుకోసం శ్రీనగర్ నుంచి అదనపు విమానాలను నడుపుతున్నారు. పలువురు పర్యాటకులు శ్రీనగర్‌లో హోటళ్లను ఖాళీ చేసి టాక్సీల్లో వెళ్లిపోతున్న దృశ్యాలు స్థానిక టీవీల్లో ప్రసారమవుతున్నాయి. ''ఇలాంటి పరిస్థితుల్లో మా పర్యటనను ఎలా కొనసాగించగలం?'' అని ఢిల్లీ నుంచి వచ్చిన పర్యాటకుడు సమీర్ భరద్వాజ్ ప్రశ్నించారు. ఉద్రిక్తతల మధ్య ప్రయాణం కొనసాగించలేమని, వ్యక్తిగత భద్రతకు తాము ప్రాధాన్యత నిస్తున్నామని తెలిపారు.

**జీవనోపాధిపై ప్రభావం..ఆటోడ్రైవర్లు ఆవేదన**

ఉగ్రవాదుల దాడి తమ జీవనోపాధిపై



ప్రభావం చూపుతుందని, అయితే దానికంటే కూడా ప్రజల విలువైన ప్రాణాల గురించే తాము ఎక్కువగా ఆలోచిస్తున్నామని హహల్గాం ఆటో డ్రైవర్ గుల్జార్ అహ్మద్ తెలిపారు.ఈ దాడి వల్ల టూరిజం పరిశ్రమపై మచ్చ పడిందని ఆయన వాపోయారు. ప్రజల ప్రాణాలను బలితీసుకున్న ముష్కరులను తీవ్రంగా శిక్షంగా చేయాలని, అప్పుడే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలకు పాల్పడేందుకు ఎవరూ సాహసం చేయరని అన్నారు.

**ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు అండ**

కాగా, పహల్గాం ఉగ్రదాడిని అత్యంత పాశవిక దాడిగా నాలుగు రోజుల పర్యటన కోసం భారత్ వచ్చిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైతం ఈ దాడిని సామాజిక మాధ్యమవంలో తీవ్రంగా ఖండిస్తూ భారత్‌కు సంఘీభావం తెలిపారు. ఉగ్రవాదంపై పోరుతో భారత్‌కు అమెరికా అండగా ఉంటుందన్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాడిమిర్ పుతిన్, ఇటలీ ప్రధాని మెలోని సైతం పహల్గాం ఉగ్రదాడిని ఖండించారు. అమాయక ప్రజానీకంపై ఉగ్రదాడులు ఆమోదయోగ్యం కాదని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరెస్ అన్నారు. జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పహల్గాం ఘటనపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. మా అతిథులు లోయను (కశ్మీర్) విడిచిపెట్టి వెళ్తుండటంతో హృదయం బరువెక్కిపోయిందని, అయితే ఇదే సమయంలో వాళ్లు ఎందుకు వెళ్లిపోతున్నారో అర్థం చేసుకోగలమని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యాటకులు సురక్షితంగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేయాల్సిందిగా ప్రభుత్వ యంత్రాగానికి ఆదేశాలిచ్చామని చెప్పారు.

మరోవైపు, ఉగ్రదాడులకు పాల్పడిన వారి వెనుక ఎవరున్నారనేది అధికారికంగా ఇంకా ధ్రువీకరణ కానప్పటికీ పాక్ తీవ్రవాద గ్రూపులే ఈ అమానుషానికి పాల్పడినట్టు అనుమానిస్తున్నామని అధికారులు తెలిపారు. కాగా, పహల్గాం దాడిలో పలువురు టూరిస్టులు ప్రాణాలు కోల్పోవడంపై పాకిస్థాన్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి షఫ్కత్ ఖాన్ ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు.

## ఉగ్రవాదానికి భారత్ తలొగ్గదు..

(మొదటి పేజీ తరువాయి)

భారత్ ఉగ్రవాదానికి తలొగ్గదు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని వదిలిపెట్టబోం. బాధితుల ఆవేదనను ప్రతీ భారతీయుడు అనుభవిస్తున్నాడు అని ట్వీట్ చేశారాయన. పహల్గాం ఉగ్రదాడి సమాచారం అందుకున్న వెంటనే మంగళవారమే అమిత్ షా జమ్ము కశ్మీర్ చేరుకున్నారు. బుధవారం ఉదయం మృతులకు నివాళులర్పించిన అనంతరం.. బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించారు. ఆ సమయంలో బాధిత కుటుంబాలు కన్నీళ్లతో షాను వేడుకుంటున్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. ఈ సందర్భంగా.. ఘటన వెనక ఉన్నవారిని వదిలిపెట్టబోమని బాధిత కుటుంబాలతో అమిత్ షా స్పష్టం చేశారు. కాల్పులు జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన అమిత్ షా ఆపై కాల్పులు జరిగిన ప్రాంతంలో ఏరియల్ సర్వే నిర్వహించిన ఆయన.. అధికారుల నుంచి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## త్వరలో గట్టి జవాబిస్తాం.. ఉగ్రవాదులకు రాజ్‌నాథ్ వార్నింగ్

(మొదటి పేజీ తరువాయి)

''ఇలాంటి పిరికిపంద చర్యలకు పాల్పడే వారికి త్వరలో గట్టి సమాధానమిస్తాం. ఉగ్రవాదుల వెనుక ఉండి కుట్రలు నిడిపిస్తున్న వారిని సైతం టార్గెట్ చేస్తాం'' అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.పహల్గాం ఘటన, శ్రీనగర్‌లో భద్రతా చర్యలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబల్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ త్రిపాఠితో సుమారు రెండున్నర గంటల సేపు రాజ్‌నాథ్ బుధవారం నాడు సమావేశమయ్యారు.ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని, ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని రాజ్‌నాథ్ అన్నారు. దాడికి పాల్పడిన వారిని, కుట్ర పన్నిన వారిని బయటకు లాగి తగిన గుణపాఠం చెబుతామని చెప్పారు. భారత్ అతి పురాతన దేశమని, ఉగ్రవాదానికి భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

## జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వైద్య తాగునీటి వసతి కల్పిస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటుపై నమ్మకం లేనందున జెనరేటర్లు ఏర్పాటు చేశాం. బీఆర్ఎస్ చరిత్రలో ఇది భారీ బహిరంగ సభ కాబోతుంది.

## సింధు జలాల ఒప్పందం నిలిపివేత

(మొదటి పేజీ తరువాయి)

అటారీ చెక్‌పోస్టును తక్షణమే నిలిపివేస్తున్నట్టు ప్రకటించడంతో పాటు పాకిస్థాన్ పర్యాటకులు, పౌరులు వెంటనే వెళ్లిపోవాలని స్పష్టం చేసింది.

కేబినెట్ భేటీలో తీసుకున్న కీలక నిర్ణయాలను భారత విదేశంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ మీడియాకు తెలిపారు.

కీలక నిర్ణయాలివే..

-1960లో కుదిరిన ఇండస్ జల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తోంది. ఇది తక్షణమే అమల్లోకి వస్తోంది. సరిహద్దు ఉగ్రవాదాన్ని పాక్ నిలిపివేసేంత వరకూ ఈ నిర్ణయం అమలు చేయనుంది.

-అటారి ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ తక్షణమే మూసివేత. ఇప్పటికే ఆ మార్గం ద్వారా వచ్చిన వారు 2025 మే 1లోగా తిరిగి వెళ్లవచ్చు.

-పాకిస్తాన్ పౌరులకు వీసాలపై భారతదేశ ప్రవేశం నిషిద్ధం. ఇంతకుముందు జారీచేసిన SVES వీసాలు రద్దు. ప్రస్తుతం భారత్‌లో ఉన్న పాక్ పౌరులు 48 గంటల్లోగా దేశం విడిచి వెళ్లాలి.

-న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్‌లో ఉన్న రక్షణ, సైనిక, నౌకాదళ, వాయుసేన సలహాదారులను 'పర్సోనా నాన్ గ్రాటా'గా ప్రకటించి, వారిని వారంలోగా దేశం విడిచి వెళ్లమని ఆదేశించింది.

-భారత హైకమిషన్, ఇస్లామాబాద్ నుంచి భారత్ తన సలహాదారులను వెనక్కి పిలుపు తీసుకుంది. ఈ పదవులను రద్దు చేసింది. అలాగే 5 మంది సపోర్ట్ స్టాఫ్ కూడా వెనక్కి పిలిపించనుంది.

-భారత్, పాకిస్తాన్ హైకమిషన్లలోని సిబ్బంది సంఖ్యను 55 నుండి 30కి తగ్గించనుంది. ఈ మార్పులు 2025 మే 1లోగా అమల్లోకి వస్తాయి.

- CCS దేశ భద్రతా పరిస్థితిని సమీక్షించింది. అన్ని భద్రతా బలగాలు అత్యంత అప్రమత్తతతో విధులు నిర్వహించాలన్న ఆదేశాలు ఇచ్చింది.

-ఈ ఉగ్రదాడికి పాల్పడిన వారిని చట్టానికి లోబడి శిక్షించడమే కాక, వారికి మద్దతు ఇచ్చిన వారినీ చర్యలను బహిరంగంగా బహిర్గతం చేసి చర్యలు తీసుకుంటామని సంకల్పించింది.

-తహవ్వూర్ రాణాను భారతదేశానికి అప్పగించిన ఉదాహరణను ప్రస్తావిస్తూ, ఉగ్రవాదం పట్ల కఠినమైన ధోరణిని భారత్ కొనసాగిస్తుందని స్పష్టం చేసింది.

## పదేళ్లకుపైగా పార్టీకి సేవ చేసినవారికే చాన్స్

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి 35 జిల్లా యూనిట్లు ఉన్నాయి. ప్రతి జిల్లాకు ఇద్దరు చొప్పున 70 మందిని పార్టీ పరిశీల కులుగా నియమించారు. వీరు ఈ నెల 25 నుంచి 30వ తేదీవరకు ఆయా జిల్లాల్లో జిల్లాస్థాయి సమావేశాలు నిర్వహించాల్సి ఉంటుంది.

బ్లాక్, మండల అధ్యక్ష పదవుల కోసం పేర్లను పీసీసీ ఇచ్చిన ఫార్మాట్‌లో సేకరించాలి. జిల్లా అధ్యక్ష పదవుల కోసం 5, బ్లాక్ అధ్యక్షుల కోసం 3, మండల అధ్యక్షుల కోసం 5 పేర్లను ప్రతిపాదించాల్సి ఉంటుంది.

మే 3 నుంచి 10 వరకు మరోమారు సమావేశం నిర్వహించి సంవిధాన్ బచావో సభలను నిర్వహించాలి. మే 4 నుంచి 10 వరకు ఆయా జిల్లాల్లో అసెంబ్లీ/బ్లాక్ స్థాయి నేతల సమావేశం నిర్వహించాలి. బ్లాక్, మండల కమిటీల ఆఫీస్ బేరర్లు, కార్యవర్గం పేర్లను సేకరించాల్సి ఉంటుంది.

మే 13 నుంచి 20 వరకు మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి గ్రామ కమిటీల కోసం పేర్లను సేకరించాలి. గ్రామ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి కూడా ఐదు పేర్లను తీసుకోవాల్సి ఉంటుంది.

మూడు దశల సమావేశాల అనంతరం బ్లాక్, మండల, గ్రామ స్థాయి కమిటీల ప్రతిపాదనలతో కూడిన నివేదికను పీసీసీకి సమర్పించాలి.

ఈ కమిటీల్లో ఖచ్చితంగా ఎస్సీలు, ఎస్టీలు, మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని, పదేళ్ల కంటే ఎక్కువ కాలం నుంచి పార్టీ కోసం పనిచేస్తున్న వారికి అవకాశం కల్పించాలని మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు. ఎవరికి ఏ పదవి ఎందుకు ఇవ్వాలనే అంశాలను కూడా నివేదికలో పేర్కొనాలని ఆమె ఆదేశించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో గుజరాత్ పీసీసీ విధానాన్ని మోడల్‌గా తీసుకోవాల సూచించారు. పరిశీలకుల హోదాలో పార్టీని సంస్థాగతంగా నిర్మాణం చేసే బాధ్యతలు చాలా కీలకమైనవని, ఈ బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహించాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కోరారు.

**లేటుగా వచ్చినవారు ఇంటికే..**

పరిశీలకుల సమావేశానికి ఆలస్యంగా వచ్చినవారిని బాధ్యతల నుంచి తొలగించాలని మీనాక్షి నటరాజన్ ఆదేశించారు. బుధవారం గాంధీభవన్‌లో జరిగిన సమావేశానికి కొందరు పరిశీలకులు అరగంట ఆలస్యంగా వచ్చారు. మరికొందరు రాలేదు. మొత్తం 70 మంది రావాల్సి ఉండగా, 58 మంది హాజరయ్యారు. దీంతో ఆలస్యంగా వచ్చిన వారు, సమావేశానికి రాని వారిని మీనాక్షి ఆదేశాల మేరకు పరిశీలకుల బాధ్యతల నుంచి తప్పిస్తున్నట్టు మహేశ్‌కుమార్‌గౌడ్ సమావేశంలోనే ప్రకటించారు. పరిశీలకులుగా ఆరుగురు మాత్రమే మహిళలను నియమించడంతో ఇంకా మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచాలని మీనాక్షి సూచించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శులు విశ్వనాథన్, విష్ణునాథ్, సీడబ్ల్యూసీ సభ్యుడు వంశీచందర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## కుంభమేళా తరహాలో రజతోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ పల్లెపల్లె నుంచి ప్రజలు భారీగా తరలివచ్చి మహా కుంభమేళా తరహాలో విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్‌లో విలేకరులతో ఆమె మాట్లాడారు. పెద్దపల్లి జిల్లా ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించిందని, పెద్దపల్లి జిల్లా బొగ్గు గనులకు నిలయమని పేర్కొన్నారు. ఉద్యమ సమయంలో సింగరేణి సమ్మె చేస్తూ తట్టా, చెమ్మాస్ కింద పడేస్తేనే ఢిల్లీకి ఉద్యమ సెగ తగిలిందని గుర్తుచేశారు. 25 ఏండ్లుగా నిలబడిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. తెలంగాణలోని ప్రతి పల్లె, ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తితో బీఆర్ఎస్ పార్టీ పెనవేసుకున్నదని పేర్కొన్నారు.

ఒకప్పుడు అవహేళన చేసిన వాళ్లకు రక్షణగా గులాబీ జెండా ఉందని, పదేండ్లలో తెలంగాణను దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపి, గులాబీ జెండా ఎగిరిందని చెప్పారు. 25 ఏండ్ల చరిత్రను నేడు యావత్ తెలంగాణ గుర్తుచేసుకుంటున్నదని పేర్కొన్నారు. ఏడాదిపాటు బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలు నిర్వహిస్తామని వెల్లడించారు. దేశ, రాష్ట్ర చరిత్రలోనే కుంభమేళా తరహాలో నిర్వహించనున్న రజతోత్సవ సభకు పెద్దపల్లి జిల్లా నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అంటే ప్రేమ ఉన్న ప్రతి ఒకరూ వరంగల్ సభకు రావాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో వడగండ్ల వానలు వచ్చినప్పుడు అప్పటి మంత్రులు ఆయా ప్రాంతాల్లో పంటలను పరిశీలించేవారని, ఇకడి పరిస్థితులను కేంద్రానికి వివరించి పెద్ద ఎత్తున పరిహారాన్ని తీసుకువచ్చారని గుర్తుచేశారు. కానీ, ఈ ప్రభుత్వంలో మాత్రం అలా లేదని, రైతులకు జరుగుతున్న నష్టాన్ని గుర్తించేవారే లేరని మండిపడ్డారు. ఈ విషయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని దుయ్యబట్టారు.

## నేటి నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు

(మొదటి పేజీ తరువాయి)

గురువారం నుంచి జూన్ 11వ తేదీ వరకు ఎప్పటిలాగే వేసవి సెలవులను ప్రకటించారు. జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం అవుతాయి. వేసవి ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లో సెలవుల్లో పాఠశాలల్లో తరగతులను నిర్వహించవద్దని, ఎవరైనా పాఠశాలలు ఓపెన్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది.

ఇన్నాళ్ళు పుస్తకాలతో కుస్తీ పట్టిన విద్యార్థులు ఇకపై ఆట పాటలతో కుటుంబసభ్యులు, బంధుమిత్రులతో సంతోషంగా గడుపుతారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున ఇళ్లలోనే ఉంటూ వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చెరువులు, కుంటల్లో ఈతకు వెళ్లకుండా చూసుకోవాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## తెలంగాణ ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల టైం టేబుల్ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

కృష్ణ ఆదిత్య ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ఒకేషనల్ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు సైతం ఇదే టైం టేబుల్ వర్తిస్తుందని స్పష్టం చేశారు. అలాగే, జూన్ 3 నుంచి 6వ తేదీ వరకు రెండు సెషన్లలో ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయన్నారు. జూన్ 9న ప్రథమ ఇంటర్, 10న ద్వితీయ ఇంటర్ విద్యార్థులకు ఇంగ్లిష్ ప్రాక్టికల్ పరీక్షలు ఉంటాయి. సప్లిమెంటరీ పరీక్షలకు ఫీజు చెల్లించేందుకు ఏప్రిల్ 30 తుది గడువు అని పేర్కొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ నామ, మాజీ ఎమ్మెల్యే సండ్ర

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

కల్లూరు మండలం చిన్నకోరుకొండి గ్రామంలో బుధవారం యాసా భాగ్యలక్ష్మి (క్రీ''శే''యాసా రామకృష్ణ) కుమారుడు పవన్ కుమార్ వివాహం కందుల ప్రసాద్‌విజయలక్ష్మి వారి కుమార్తె శ్రావణితో జరిగింది. ఈ వివాహ వేడుకకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆయన వెంట నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, మాజీ జడ్పీటీసీ కట్టా అజయ్ బాబు, లక్కినేని రఘు, మోరంపూడి ప్రసాద్, గొడ్డేటి మాధవరావు, కాటమనేని వెంకటేశ్వర్లు, పెడకంటి రామకృష్ణ, కొరకొప్పు ప్రసాద్, నందిగామ ప్రసాద్, కొండలరావు, కనకరావు, చావా వెంకటేశ్వరరావు, గ్రామశాఖ అధ్యక్షుడు సుబ్బారావు, గంగవరపు శ్రీను, సారబు వెంకటేశ్వరరావు, రాయి సూర్యనారాయణ, నామ రాధమ్మ, వీరయ్య, అయ్యదేవర రాధాకృష్ణ, ఉప్పు సుబ్బారావు, సి.హెచ్ కిరణ్ కుమార్, కళ్యాణ్ కిషోర్, మౌర్య తదితరులు పాల్గొన్నారు.

## దేవరపల్లి పట్టాభి రామ్ నూతన గృహాన్ని సందర్శించిన మాజీ ఎంపీ నామ, మాజీ ఎమ్మెల్యే సండ్ర

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

కల్లూరు మండలం లింగాల గ్రామానికి చెందిన దేవరపల్లి నాగప్రసాద్ కుమారుడు, బీఆర్ఎస్ నాయకుడు దేవరపల్లి పట్టాభి రామ్ నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశం ఇటీవల ఘనంగా జరిగింది కాగా బుధవారం నాడు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రత్యేకంగా వారి నివాసానికి విచ్చేసి కుటుంబసభ్యులను ఆత్మీయంగా పలకరించి గృహప్రవేశం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో...... స్థానిక నాయకులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో ఆయన వెంట నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, మాజీ జడ్పీటీసీ కట్టా అజయ్ బాబు, లక్కినేని రఘు,మోరంపూడి ప్రసాద్, గొడ్డేటి మాధవ రావు, కాటమనేని వెంకటేశ్వర్లు, పెడకంటి రామకృష్ణ, కొరకొప్పు ప్రసాద్, నందిగామ ప్రసాద్, కొండలరావు, కనకరావు, చావా వెంకటేశ్వరరావు, గ్రామశాఖ అధ్యక్షుడు సుబ్బారావు, గంగవరపు శ్రీను, సారబు వెంకటేశ్వరరావు, రాయి సూర్యనారాయణ, నామ రాధమ్మ, వీరయ్య, అయ్యదేవర రాధాకృష్ణ, ఉప్పు సుబ్బారావు, సి.హెచ్ కిరణ్ కుమార్, కళ్యాణ్ కిషోర్, మౌర్య తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి టీచర్,ఆయా కుటుంబాలకు అండగా ఉంటాం

- నారాయణమ్మ అంగన్వాడి టీచర్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి

**వనపర్తి తెలంగాణ ముచ్చట్లు:**

అంగన్వాడి టీచర్, హెల్పర్ కుటుంబాలకు అండగా ఉంటామని అంగన్వాడి జిల్లా యూనియన్ కార్యదర్శి నారాయణమ్మ అన్నారు. పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలోని అంగన్వాడి ఆయా నాసాని మల్లమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందడం జరిగింది. మల్లమ్మ మృతి చెందిన విషయం జిల్లా అంగన్వాడి యూనియన్ కార్యదర్శి నారాయణమ్మ ఎమ్మెల్యే మేఘా రెడ్డి దృష్టికి తీసుకెళ్లాగా వెంటనే స్పందించి తనవంతు సహాయంగా



5000/ రూపాయల ఆర్థిక సహాయాన్ని అంగన్వాడీ టీచర్ నారాయణమ్మ ద్వారా బాధిత కుటుంబానికి అందించారు. వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే మేఘా రెడ్డికి అంగన్వాడి టీచర్ , హెల్పర్స్ జిల్లా యూనియన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## అఘోరీకి షాక్ ఇచ్చిన సంగారెడ్డి జైలు అధికారులు

(మొదటి పేజీ తరువాయి)

న్యాయమూర్తి ఆదేశాల మేరకు డాక్టర్ల వైద్య పరీక్షల అనంతరం లింగ నిర్ధారణ జరిగే అవకాశం ఉంది. పరీక్షల తర్వాత చంచల్ గూడ జైలుకు తరలించే అవకాశం ఉంది. కాగా, తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన అఘోరీని పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఓ మహిళను మోసం చేసిన కేసులో అఘోరీని చేవెళ్ల కోర్టులో హాజరుపర్చగా.. న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. మరో వైపు, సంగారెడ్డి జైలుకు తరలిస్తున్న సమయంలో అఘోరీ అరుపులతో హడావుడి చేశాడు. తన భార్య వర్షిణిని తనతోనే ఉంచాలంటూ పట్టుబట్టాడు.

పూజల పేరుతో తొమ్మిదిన్నర లక్షలు తీసుకుని మోసం చేశాడనే ఫిర్యాదుతో మోకిలా పోలీసులు.. అఘోరీని అదుపులోకి తీసుకున్నారు. ఉత్తరప్రదేశ్ మధ్య ప్రదేశ్ సరిహద్దుల్లో అఘోరీని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. నగరానికి తీసుకువచ్చారు. మోకిలా పోలీసులు. అఘోరీతో పాటు వర్షిణిని కూడా నగరానికి తరలించారు. ఏపీకి చెందిన వర్షిణి.. అఘోరీని పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. వీరి పెళ్లికి సంబంధించిన వీడియో సోషల్‌మీడియాలో కూడా వైరల్ అయిన సంగతి తెలిసిందే. తమను ఎవరైనా అరెస్టు చేయాలని చూస్తే, ఆత్మహత్య చేసుకుంటామని కూడా హెచ్చరించిన ఈ జంట.. ఓ సెల్ఫీ వీడియో కూడా విడుదల చేసింది.





# ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.. సోమిడి లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.

బుధవారం హనుమకొండ జిల్లా కాజీపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమిడిలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు.

ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకు ఇప్పటివరకు ఎంత ధాన్యం వచ్చింద ని, సరిపోను గన్ని బ్యాగులు ఉన్నాయా అని, టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయా, ధాన్యం కొనుగోలు చేస్తున్నప్పుడు తేమశాతాన్ని చూస్తున్నారా, కొనుగోలు కేంద్రం వద్ద ఎలాంటి ఏర్పాట్లను చేశారని అధికారులు,



నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యంలో తాలు లేకుండా శుభ్రంగా ఉండాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించాలని, రవాణా సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ధాన్యం అమ్మిన రైతుల వివరాలను వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. ధాన్యం అమ్మిన రైతులకు సకాలంలో వారి ఖాతాల్లో అమ్మిన దాన్యం డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి అధికారులు నిర్వాహకులకు, హార్వెస్టర్ యజమానికి పలు సూచనలు చేశారు. హార్వెస్టింగ్ యజమానులు యంత్రం ద్వారా వరికోత చేస్తున్నప్పుడు ధాన్యం శుభ్రంగా వచ్చేటట్టు చూడాలని అధికారులు వారికి తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, కాజీపేట తహసీల్దార్ బావ్ సింగ్, ఇతర అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.



# రైతుల భూమి హక్కులకు భరోసా

## భూ భారతి చట్టంపై అవగాహన కల్పించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ బ్యూరో తెలంగాణ ముచ్చట్లు**

మాసాయిపేట మండలంలోని బుధవారం రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి చట్టం2025 అవగాహన సదస్సులో ఆర్డిఓ జై చంద్రారెడ్డి, తాసిల్దార్ జ్ఞాన జ్యోతి, ఏడిఏ రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొని,చట్టం అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.ముందుగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు భారతి చట్టంపై ఆటపాటలతో అవగాహన కల్పించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరు భూభారతి చట్టంపై సందేశం, రైతులకు వినిపించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందిం చిందన్నారు. ఎంతోమందిమేధావులు,అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేశారని వివరించారు. భూ పరిపాలన వ్యవస్థ అనేక దశల్లో అభివృద్ధి చెందిందని,గతంలో జరిగిన కొన్ని చట్టాలు, సర్వేలు, పాస్‌బుక్‌లు, ఆర్.ఓ.ఆర్ చట్టం వంటి చర్యలను గుర్తుచేశారు.ధరణి పోర్టల్‌లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభించనున్నదని తెలిపారు.ఈ చట్టాన్ని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు.చట్టం రూపొందించే సమయంలో రైతుల సంక్షేమం కోసం వారి సమస్యలను ప్రస్తావించి, అభిప్రాయాలను చట్టంలో ప్రతిబింబించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. గతంలో ధరణి ద్వారా మన జిల్లా టాప్ 5లో ఉండగా,భూ భారతి చట్టంతో ప్రక్రియలు త్వరగా పూర్తి అవుతాయని తెలిపారు.ధరణిలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునేందుకు 33 మాడ్యూల్స్ పొందుపరచారని, దీనివల్ల ఏ సమస్యకు ఏ మాడ్యూల్‌లో దరఖాస్తు చేయాలో రైతులకు అర్థమయ్యేది కాదని అన్నారు. భూభారతిలో 6 మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభమైన దరఖాస్తు ప్రక్రియ ఉంటుందని వివరించారు.భూ భారతి చట్టంలో తహసిల్దార్ స్థాయి నుండి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలను పరిష్కరించే అప్పీల్ వ్యవస్థను వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు.ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడిందని,భూమి రిజిస్ట్రేషన్,మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు.వార సత్వంగా వస్తున్న యజమానులకు పేరు మార్పులు చేయవచ్చని తెలిపారు.పెండింగ్ లో ఉన్న సాధాబైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు.ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు.గడువు తర్వాత ఆటోమేటిక్ గా మూటేషన్ జరుగుతుందని అన్నారు.మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని,దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదని అన్నారు.గ్రామ స్థాయిలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు త్వరగా పరిష్కరించడానికి అవకాశం కల్పిస్తామన్నారు.భూ భారతి చట్టం మొదట రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు మండలాల్లో పైలెట్‌గా అమలవుతుందని,తరువాత ప్రతి జిల్లాలో ఒక్క మండలంలో నిర్వహించి,అవసరమైతే మార్పులు చేసి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తారని తెలిపారు.రాబోయే రోజులలో భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు కృషి చేస్తారని తెలిపారు.భూమి హక్కుల రక్షణకు భూ భారతి చట్టం ఉపయోగకరమైందని,రైతులు దీన్ని అర్థం చేసుకుని ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ,రైతులు, తదితరులు పాల్గొన్నారు.





# కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గుర్రపు ప్రవీణ్

**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు:** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం ఎల్కతుర్తిలో జరగబోయే రజతోత్సవ సభ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గుర్రపు ప్రవీణ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. సభ ఏర్పాట్లకు సంబంధించిన విశేషాలను కేటీఆర్ సమీక్షిస్తూ, కార్యక్రమం శ్రేణులకు సజావుగా జరిగేలా అన్ని విభాగాల సమన్వయంపై దృష్టి సారించారు. ప్రజల రాక కోసం ఏర్పాటు చేస్తున్న వసతులు, వాహనాల పార్కింగ్, వేదిక ఏర్పాట్లను పరిశీలించిన సందర్భంగా అక్కడికి వచ్చిన నాయకులు, కార్యకర్తలతో కేటీఆర్ స్నేహపూర్వకంగా ముచ్చటించారు. ఈ సందర్భంలో ప్రవీణ్ ఆయనతో క్షణాల పాటు మాట్లాడారు నియోజకవర్గంలో పార్టీపై ఉన్న మద్దతు, సోషల్ మీడియా కార్యకలాపాలు, రజతోత్సవ సభకు అక్కడి నుంచి జరుగుతున్న సిద్ధతలపై కేటీఆర్‌కు వివరాలు అందించినట్లు సమాచారం. కేటీఆర్ సహృదయంగా స్పందించారని, పార్టీ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని అన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా ముందుకు వెళుతున్న ప్రజా ప్రభుత్వం..

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- తిరుమలాయపాలెం మండలంలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామంలో రూ. 1.30 కోట్ల ప్లాన్ నిధులతో గ్రామం కిరువైపుల 1.5 కి.మీ. మేర నిర్మించే సైడ్ డ్రెయిన్ల పనులకు శంఖుస్థాపన, ఏలువారిగూడెం గ్రామంలో రూ. 20 లక్షల ఎంఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనానికి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేకున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు



చేస్తున్నామన్నారు. ఉగాది నుండి దేశంలో ఎక్కడా లేనివిధంగా తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నట్లు, ప్రతి పేదవారు కడుపు నిండా భోజనం చేస్తున్నారన్నారు.

భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని అమల్లోకి తెస్తున్నట్లు, పైలట్ ప్రాజెక్ట్ గా పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి ని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం వచ్చిందని మంత్రి అన్నారు. ధరణి చట్టంతో అభద్రతకు లోనయిన ప్రజలకు భూ భారతి చట్టంతో భద్రత కల్పించనున్నట్లు తెలిపారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఎంపిడివో సిలార్ సాహెబ్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి పొంగులేటి 3 జిల్లాల పర్యటన రద్దు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో ఈనెల 24వ తేదీన గురువారం (నేడు) జరగాల్సిన పర్యటన రద్దు చేయడం జరిగిందని ఆయన క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పార్టీ ప్రజా ప్రతినిధుల అత్యవసర సమావేశం ఉన్నందున ఈ పర్యటనను రద్దు చేసినట్లు పేర్కొన్నారు. కాగా ఖమ్మంజిల్లా నేలకొండపల్లి మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలురుపాడు మండలం, మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలో జరగాల్సిన భూ భారతి పై అవగాహన సదస్సు ఆయా జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో యధావిధిగా జరుగుతుందని దయాకర్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, అభిమానులు గమనించి సదస్సులకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.



# జమ్ము కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి హేయమైనది

## వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి తెలంగాణ ముచ్చట్లు:**

జమ్మూ కాశ్మీర్ లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని వనపర్తి ఎమ్మెల్యే మెఘారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. మృతి చెందిన కుటుంబాలకు ఆయన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. పర్యాటకం కోసం కశ్మీర్ వెళ్లిన మామూలు ప్రజలను అత్యంత పాశవికంగా హత్యచేయడం అమానవీయం. ఇలాంటి దుస్సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం ఉగ్రమూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు.మరణించిన కుటుంబాలను కేంద్రం వెంటనే ఆదుకోవాలని ఆయన కోరారు



# టూరిస్టులపై ఉగ్రవాద దాడిని ఖండించిన బిజెపి నాయకులు

- అన్ని రాజకీయ పార్టీలు, సంస్థలు విభేదాలకు అతీతంగా దాడిని ఖండించాలి
- మండల అధ్యక్షుడు ముప్పూరి చెన్నయ్య

**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు :** జమ్ము కాశ్మీరులో టూరిస్టులపై ఉగ్రవాదుల దాడిని పెద్దమందడి బిజెపి నాయకులు తీవ్రంగా ఖండించారు. బుధవారం పెద్దమందడి మండల కేంద్రంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. అదేవిధంగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. బిజెపి నాయకులు మాట్లాడుతూ.. బెంగాల్లో కూడా హిందువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ.. ఈ విధంగా జరగకూడదని దేశంలో కఠిన శిక్షలు విధించాలని ఉగ్రవాదులపై బిజెపి పార్టీ కోరుతుంది. మండల అధ్యక్షుడు ముప్పూరు చెన్నయ్య, మండల ప్రధాన కార్యదర్శిలు సుక్క మధు, దత్తాత్రేయ రెడ్డి, రాష్ట్ర ఓబిసి మోర్చ కార్యవర్గ సభ్యులు నంద కుమార్, విట్టల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి ,అశోక్ ,రాం నరేష్ యాదవ్ ,బాలరాజు రాము, వెంకటాచారి ,భాస్కర్ రెడ్డి ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం

# లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు చేపట్టాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:** రాజీవ్ యువ వికాసం పథకంలో లబ్ధిదారుల ఎంపిక తర్వాతనే యూనిట్లకు ప్రభుత్వం నుండి వచ్చే రాయితీని బ్యాంకు ద్వారా మంజూరు అయ్యేవిధంగా అధికారులు బ్యాంకర్లు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా పి. ప్రావీణ్య అన్నారు. కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల అధికారులతో రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన వివిధ అంశాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో బిసి, ఎస్సీ, ట్రైబల్, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా దాదాపు 63 కోట్ల రూపాయలను ఈ పథకం ద్వారా జిల్లాలోని వివిధ యూ



నిట్లను నెలకొల్పేందుకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారుల ఎంపిక జాబితాను ఎంపీడీవోలు అందజేసేటప్పుడే బ్యాంకు ఖాతాలను కూడా జత చేసి అందించాలన్నారు. మండల స్థాయి ఎంపిక కమిటీ మే 10నాటికి లబ్ధిదారులు ఎంపిక జాబితా ను సమర్పించాలన్నారు. మండల స్థాయిలో ఐదు రోజుల్లో సమన్వయ సమావేశాన్ని నిర్వహించుకోవాల న్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని అధికారులకు, బ్యాంకర్లకు సూచించారు. ఈ సందర్భంగా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక తర్వాత వారు ఎంచుకున్న యూనిట్లకు సంబంధించిన అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పథకంపై ఆయా మండలాల పరిధిలోని ఎంపీడీవోలతో బ్యాంకర్లు సమావేశం కావాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, బీసీ వెల్ఫేర్ డీడీ రామ్ రెడ్డి, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ మురళీధర్ రెడ్డి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ప్రేమకళ, జిల్లా లోని పలువురు బ్యాంకర్లు పాల్గొన్నారు.

## 10 వేలు లంచం తీసుకుంటూ

# ఏసీబీకి దొరికిన విద్యుత్ ఏఈ



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపురం మండలం విద్యుత్తు ఏఈ కొండన్న బుధవారం లంచం తీసుకుంటుండగా ఏసిపి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని ఓ రైస్ మిల్ కు కరెంటు కనెక్షన్ ఎస్టిమేషన్ కొరకు 50,000 డిమాండ్ చేయగా బుధవారం 10 వేలు లంచం తీసుకుంటూ ఉండగా ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు.



# ప్రకృతి పుత్రుని కుటుంబానికి మాజీ ఎంపీ నామ సహాయం

**పద్మశ్రీ వనజీవి రామయ్య దశదిన కర్మ నిమిత్తం నామ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** ఇటీవల పరమపదించిన ప్రముఖ పర్యావరణవేత్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య దశదిన కర్మ గురువారం జరగనున్న నేపథ్యంలో, ఆయన కుటుంబానికి ఆర్థికంగా తోడుగా నిలవాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు ఆదేశాల మేరకు, నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా కొంత నగదు సహాయాన్ని అందించారు. ఇటీవల రామయ్య స్వగృహానికి నామ వచ్చినప్పుడు వారి కుటుంబానికి అండగా వుంటానని రామయ్య కుటుంబ సభ్యులకు నామ చెప్పడం జరిగిందని అందులో భాగంగా ఈ సాయాన్ని బుధవారం నాడు ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి లో రామయ్య స్వగృహం లో వారి సతీమణి జానమ్మకు బీఆర్ఎస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, నామ క్యాంప్ కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యానారాయణ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వనజీవి రామయ్య పర్యావరణ పరిరక్షణ కోసం చేసిన సేవలు భారతదేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. చెట్లను మనుషులుగా చూస్తూ వాటిని సంరక్షించడం ఆయన జీవిత ధ్యేయంగా మారిందని పేర్కొన్నారు. ఆయన జీవితం ప్రకృతి పట్ల ప్రేమ, పట్టుదల, త్యాగానికి చిరునామా అన్నారు. నామ నాగేశ్వరరావు గతంలో కూడా పలు సందర్భాలలో వనజీవి రామయ్య గారిని వ్యక్తిగతంగా కలుసుకుని, ఆయన సేవలను అభినందించారని, అంతే కాకుండా వారి చేసే కార్యక్రమాలకు నామ తోడ్పాటు అందజేసిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేశారు. దశదిన కర్మకు అవసరమైన ఖర్చులను కొంతవరకూ భరించేందుకు ముందుకొచ్చిన నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సమయాల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా మానవతా విలువలతో స్పందించటం అభినందనీయం అని పలువురు ప్రజాప్రతినిధులు వ్యాఖ్యానించారు. వనజీవి రామయ్య గారు తన జీవితాంతం వృక్షాలను ప్రేమిస్తూ, వాటి పరిరక్షణకే తన జీవితాన్ని అంకితంగా గడిపారని తెలిపారు. వనజీవి రామయ్య మహోన్నత వ్యక్తి అని వారి కుటుంబానికి అండగా నిలవడం మన బాధ్యత అన్నారు. నామ నాగేశ్వరరావు నిరంతరం ప్రజల కోసం పాటుపడే నాయకుడే కాకుండా మానవతావాదిగా ఆయన చేసే సేవ కార్యక్రమాలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ బీఆర్ఎస్ నాయకులు పేరం వెంకటేశ్వర్లు, గొడ్డేటి మాధవరావు, వాకాదని కోటేశ్వరరావు, పాల్వంచ రాజేష్, బానోత్ కృష్ణ, శీలం రవి కుమార్, ఏపూరి తరుణ్, మేకల ఉదయ్ కుమార్, ఆలకుంట వెంకటేష్, డి.ఎల్లయ్య, పి.ఎల్లయ్య, డి.బాబు, పి.లక్ష్మయ్య, జి.వెంకటేష్, కళ్లెం సీతయ్య, ఎరపుల రాజా, ఏడుకొండలు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- విద్యకు ప్రాధాన్యత ఇవ్వడంతోనే సమాజం బాగుపడుతుంది
- విద్యార్థులకు మెనూ ప్రకారం రుచి సుచికరమైన భోజనం వడ్డించాలి



**మెదక్ బ్యూరో ఏప్రిల్, 23 తెలంగాణ ముచ్చట్లు:** విద్యాభివృద్ధికి రాష్ట్రం ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం మాసాయిపేట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించి పాఠశాలలో లోని వంట గదులు, వాష్ రూంలలో పరిశుభ్రత ను పరిశీలించారు. స్టోర్ రూం ను స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు.సరుకుల సరఫరాలో ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారుస్టోర్ రూమ్,కిచెన్ షెడ్, పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం తరగతి గదులలో 9వ తరగతి విద్యార్థుల విద్యాసామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థుల కు క్వాలిటీ విద్య అందేలా చూడడంతో విద్యకు ప్రాధాన్యతనిస్తేనే సమాజం బాగు పడుతుందనీ ప్రతి కుటుంబం పరిశుభ్రత, విద్యార్థుల భద్రతపై దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచి, శుచికరమైన భోజనం వడ్డించాలి. సూచించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ జ్ఞానజ్యోతి జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సాహితి రెడ్డి – అభినవ్ రెడ్డి వివాహ వేడుకకు హాజరైన ప్రముఖులు

- మెదక్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి, తాజా మాజీ ఎమ్మెల్సీ శేరి.సుభాష్ రెడ్డి

మెదక్ బ్యూరో తెలంగాణ ముచ్చట్లు

హవెలిఘనపూర్ మండలం తాజా మాజీ జడ్పిటిసి సిహెచ్. సుజాత శ్రీనివాస్ రెడ్డి కూతురు సాహితి రెడ్డి వివాహం అభినవ్ రెడ్డి తో మెదక్ జిల్లా కేంద్రంలోని వినాయక ఫంక్షన్ హాల్లో బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహానికి మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి లు హాజరై నూతన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమం లో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు ఏం లావణ్య రెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ అకిరెడ్డి. కృష్ణారెడ్డి, తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు మామిళ్ళ. ఆంజనేయులు వంజరి. జయరాజ్,ఆర్ కె.శ్రీనివాస్, మాజీ రైతుబంధు అధ్యక్షులు సోములు, నాయకులు లింగారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, మెదక్ నియోజకవర్గంలోని మాజీ ఎంపీపీ లు,జడ్పీటీసీలు, మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీలు నాయకులు తదితరులు ఉన్నారు.




# మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తే చట్టరిత్య కఠిన చర్యలు తప్పవు

**మల్టీ జోన్ -II ఐజిపి, పి.సత్యనారాయణ**

సంగారెడ్డి బ్యూరో తెలంగాణ ముచ్చట్లు

జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఐజి సత్య నారాయణ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా, జిన్నారం గ్రామంలో శివారులో నిర్మాణంలో ఉన్న శివాలయం ముందు ఉన్న శివుని విగ్రహం ధ్వంసం అయిన విషయమై నిన్న తేది: 22.04.2025 నాడు సాయంత్రం జిన్నారం మండలంలో జరిగిన సంఘటనల పై జిల్లా ఉన్నత అధికారులచే దర్యాప్తు చేయించగా విచారణ తెలిసిన విషయం ఏమనగా.. తేది: 19.04.2025 నాటి సాయంత్రం 5:24 గంటల సమయంలో కొన్ని కోతులు వచ్చి శివుని విగ్రహం గుట్ట పై నుండి క్రిందికి తోసివేయడంతో క్రిందపడిన శివుని విగ్రహం ధ్వంసం చేసినట్లు విచారణలో తెలిసిందన్నారు.

వివరాలలోనికి వెళితే నిన్న తేది: 22.04.2025 సాయంత్రం గేమ్స్ ఆడుకొని శివాలయం వైపు నుండి వస్తున్న మదర్సా విద్యార్థులను చూసిన కొందరు స్థానికులు వారిని ప్రశ్నించిన అనంతరం శివాలయం వద్ద ధ్వంసమైన శివుని విగ్రహాన్ని చూసి, మదర్సా విద్యార్థులే ఈ పని చేసినట్లుగా భావించి, పూర్తి వాస్తవాలను తెలుసుకోకుండా కొంత మంది వ్యక్తులు పెద్ద సంఖ్యలో వెళ్ళి మదర్సా లో ఆస్థి నష్టం చేయడం జరిగిందని తెలిపారు.

వాస్తవాలను తెలుసుకోకుండా తప్పుడు ప్రచారాలు చేసి, ప్రజలను రెచ్చగొట్టే విధంగా వాఖ్యలు చేస్తూ, ప్రజాశాంతికి భంగం కలిగిస్తే సహించేది లేదని, అట్టి వ్యక్తులపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గతంలో జిల్లాలో ఇలాంటి సంఘటనలు జరిగాయని, గత 6 నెలల క్రితం సదాశివపేటలో ఓ గుడిలో ఆవులు ధ్వంసం చేస్తే, ఇదే విధంగా తప్పుడు ప్రచారం చేయడం జరిగిందని, విచారణలో వాస్తవాలు రాబట్టి సమస్యకు పరిష్కారం చూపడం జరిగిందని అన్నారు. జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ప్రజలందరూ మత సామరస్యం కలిగి ఉండాలని, శాంతి భద్రతల పరిరక్షణ లో పోలీసు వారికి సహకరించవలసిందిగా ఆయన సూచించారు. ఎవ్వరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని, ఇలాంటి సంఘటనలు ఎదురైనప్పుడు సమీప పోలీసు స్టేషన్ లో సమాచారం అంధించాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యల చేసినా, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా చట్టరిత్య కఠిన చర్యలు ఉంటాయని ఐజి హెచ్చరించారు. ఆ సంఘటనలో అనవసర రూమర్స్ ప్రచారం చేసి, ప్రజా శాంతికి విఘాతం కలిగించిన వారిని కఠినంగా శిక్షించడం జరుగుతుందని అన్నారు.

ఈ సమస్యను జటిలం కాకుండా త్వరితగతిన స్పందించిన సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, వికారాబాద్ ఎస్పీ నారాయణ రెడ్డి, సంగారెడ్డి జిల్లా అధికారులను, సిబ్బందిని ఐజి అభినందించారు.ఈ పత్రిక సమావేశంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, వికారాబాద్ ఎస్పీ నారాయణ రెడ్డి, తదితరులు ఉన్నారు.



# ఉగ్రవాదాన్ని తుదముట్టించే శక్తి దేశ ప్రజల ఐక్యతలో ఉంది

- ఎస్సీ మోర్చా అధ్యక్షుడు,మాజీ శాసనసభ్యుడు కొండేటి శ్రీధర్

హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు.

జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ హసన్ పర్తి మండలంలో కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు మారం తిరుపతి ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మాజీ శాసనసభ్యుడు కొండేటి శ్రీధర్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ హాజరై మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిలో 27 మంది అమాక ప్రజలు ప్రాణాలు కోల్పోడం చాలా భాదాకరమని భారతదేశ భద్రతపై జరిగిన దారుణమైన దాడి అని దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరుల త్యాగాలు వృథా కావని మనం జాతీయ ఐక్యతతో శాంతియుతంగా, దేశభక్తితో వారి స్ఫూర్తిని నిలుపుకోవాలని అన్నారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించే శక్తి దేశ ప్రజల ఐక్యతలో ఉందని కార్యక్రమం ముగింపు సందర్భంగా రెండు నిమిషాల మౌనప్రార్థన చేసి అమరుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారుపెల్లి రామచంద్రారెడ్డి,వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి,పిట్టల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరించిన రాజయ్య

స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు:

ఈ నెల 27న హన్మకొండ ఎల్కతుర్థిలో జరిగే భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభ పోస్టర్‌ను పార్టీ సీనియర్ నేత, నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య నియోజకవర్గ స్థాయి నాయకులు, తెలంగాణ ఉద్యమ కారులతో కలిసి బుధవారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ 24 ఏళ్లు పూర్తి చేసుకొని 25వ ఏడులోకి అడుగుపెడుతోందని, ఉద్యమ పునాదులపై ఏర్పడిన ఈ పార్టీని ప్రజలు విశ్వసించారనే నమ్మకం మరోసారి రుజువవుతోందన్నారు. “స్టేషన్ ఘనపూర్ రాజకీయంగా ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచింది. ఎమ్మెల్యే పదవిని త్యజించి ఉద్యమంలో రాజీనామా చేసిన తొలి దళితుడిగా నాకు లభించిన గౌరవం ఈ ప్రాంతానికి చెందింది. అప్పట్లో కేసీఆర్ గారి పక్కన ఉండి రాష్ట్రాన్ని చుట్టడిన తర్వాత, ప్రజలు విశేష మెజారిటీతో గెలిపించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ నియోజకవర్గం బీఆర్ఎస్ పట్ల అఖండ మద్దతు చూపిస్తోంది,” అని తెలిపారు. రాబోయే రజతోత్సవ సభకు ప్రజలు వేలాదిగా తరలిరావడానికి సిద్ధంగా ఉన్నారని, కేసీఆర్ పిలుపు మేరకు ఎప్పుడైనా పార్టీ శ్రేణులు ముందుండేందుకు సిద్ధంగా ఉన్నాయని రాజయ్య చెప్పారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, ఉద్యమ కారులు, పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి మేఘన్న అభయహస్తం ద్వారా ఆర్థిక సహాయం

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:** పెద్దమందడి మండల కేంద్రం లో కొమ్ము చెన్నకేశవులు బుధవారం జరిగింది. ఈ విషయాన్ని నాయకులు మేఘా రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు . స్పందించిన ఎమ్మెల్యే అతని కుటుంబానికి 5000/రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. చెన్నకేశవ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ జెడ్పిటిసి కొమ్ము వెంకటస్వామి, మాజీ హైస్కూల్ చైర్మన్ సూర్య రవి,మాజీ ఎంపీటీసీ



బుచ్చన్న, టిఎంఆర్ నాయకులు గట్టు రాజశేఖర్,కొమ్ము సాయిబాబ,హనుమంతు,కృష్ణయ్య శివ కుమార్,కృష్ణయ్య నాగరాజు ,దేవేందర్ పాల్గొన్నారు.

# సెయింట్ మేరీస్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు


హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు.

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 వ డివిజన్ హసన్ పర్తి లోని సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో బుధవారం గ్రాడ్యుయేషన్ డే సంబరాలను ఘనంగా నిర్వహించారు.కిండర్ గార్డెన్ విద్యను పూర్తి చేసుకుని ఫస్ట్ క్లాస్ కు వెళ్లిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్, ప్రమోట్ పత్రాలను పాఠశాల ప్రిన్సిపాల్ పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి అందజేశాడు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ కిండర్ గార్డెన్ విద్యను పూర్తి చేసుకొని ప్రభుత్వపరంగా లెక్కించదగిన విద్యను ప్రారంభిస్తున్న




విద్యార్థిని,విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కిండర్ గార్డెన్ విద్యార్థినీ,విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలను పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం వెలుగటి కల్పనా రెడ్డి,ఎలుక రాజు సదానందం,గంజి బద్రీ నారాయణ రెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, కిండర్ గార్డెన్ ఉపాధ్యాయునిలు ప్రత్యూష, విజిత, లాస్యలతోపాటు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యల పరిష్కారం
# పంచాయితీ రాజ్ లక్ష్యం



జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ఏప్రిల్ 24న భారతదేశంలో ప్రతి ఏటా నిర్వహిస్తారు. పంచాయితీ రాజ్ వ్యవస్థను పటిష్ఠం చేయడం కోసం కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ అధ్వర్యంతో ఈ దినోత్సవం నిర్వహించబడుతుంది.భారత దేశంలోని అతి ప్రాచీన వ్యవస్థ పంచాయతీరాజ్ వ్యవస్థ. గ్రామస్థాయిలో అమల్లో ఉండే అతి ప్రాచీన పాలనా వ్యవస్థే పంచాయతీ. ఇదే స్థానిక స్వపరిపాలనా సంస్థల వ్యవస్థ. ప్రాచీన కాలంలో పనిచేస్తున్న గ్రామ పాలనా వ్యవస్థ నాటి సాంఘిక పరిస్థితుల కనుగుణంగా గ్రామ వృత్తి పనివారల ప్రతినిధులతో పనిచేయగా, బ్రిటిష్ పాలన కాలంలో గవర్నర్ జనరల్ రిప్పన్ ప్రోత్సాహంతో స్థానిక స్వ పరిపాలనా సంస్థలు రూపుదిద్దుకున్నాయి. 1919, 1935 భారత ప్రభుత్వ చట్టాలు కొంత వీటికి బలం చేకూర్చాయి. భారత దేశంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను ప్రారంభించిన తొలి రాష్ట్రం రాజస్థాన్ కాగా, 1959 నవంబరు 1న, ఆంధ్ర ప్రదేశ్ లో దేశంలోనే రెండవదిగా, మహబూబ్ నగర్ జిల్లా, షాద్‌నగర్లో ప్రారంభమైంది. గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ, బ్లాకు స్థాయిలో పంచాయతి సమితి, జిల్లా స్థాయి లో జిల్లా పరిషత్ ఏర్పడిరది. 1986లో బ్లాకు స్థాయి వ్యవస్థని మండల పరిషత్ గా మార్చారు. కేంద్ర ప్రభుత్వ చొరవతో ప్రయోగా త్మక ప్రాతిపదికగా, సమాజ వికాసా భివృద్ధి కార్యక్రమం (కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) 1952లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా దేశంలో బాగా వెనుక బడిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, రవాణా సౌకర్యాలు, కుటీర పరిశ్రమలు అనే ఐదు రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారు. 1953లో ఈ పథకాన్నే జాతీయ విస్తరణ సేవా పథకం (నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ స్కీమ్) గా దేశ మంతటా అమలు చేశారు. ఈ కార్యక్రమాల ప్రభావాన్ని అంచనా వేయడానికి బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన నిపుణుల కమిటీ ని 1956లో నియమించారు. ఈ కమిటీ తన నివేదికను 1957లో సమర్పించింది. ఈ కమిటీ సిఫారసులే పంచాయతీరాజ్ వ్యవస్థ (ప్రజాస్వామ్య వికేంద్రీకరణ) ఏర్పాటుకు మూలాధారం అయినాయి. బల్వంతరాయ్ మెహతా స్వాతంత్ర్యం తరువాత మెహతా భారతదేశ లోక్‌సభకు పార్లమెంటు సభ్యునిగా రెండుసార్లు ఎన్నికయ్యాడు. పార్లమెంట్ అంచనా కమిటీ అధ్యక్షుడుగా ఉన్నాడు. ప్రణాళిక ప్రాజెక్ట్స్ కమిటీ అధ్యక్షుడుగా రాష్ట్రాలలో మూడు అంచెల వ్యవస్థ స్థాపన కోసం మెరుగైన విధానానికి అద్భుతమైన నివేదికను సిద్ధం చేశాడు. తద్వారా భారత దేశపు పంచాయితీ రాజ్ ఫాదర్‌గా ప్రశంసించ బడ్డాడు. 1952, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన సమాజ అభివృద్ధి కార్యక్రమం ప్రాతి పదికగా, జాతీయాభివృద్ధి మండలి 1957, జనవరి, 16న బల్వంత్ రాయ్ గోపాల్ మెహతా అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 1953, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం పథకాలు ఎంతవరకు విజయవంతం అయినాయో సమీ క్షించి, గ్రామ పరిపాలనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడానికి అవసరమయ్యే సంస్థాగత ఏర్పాటును సిఫార్సు చేసింది. బల్వంతరాయ్ మెహతా కమిటీ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ప్రజల భాగస్వామ్యం అనే అంశాలతో 3 అంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను సిఫారసు చేస్తూ, తన నివేదికను 1957, నవంబరు 24న జాతీ యాభివృద్ధి మండలికి సమర్పించిం ది. కమిటీ నివేదికను జాతీయాభివృద్ధి మండలి 1958, జనవరిలో ఆమోదించింది. ఈ నివేదికలోని అంశాల అమలు వివిధ రాష్ట్రాలు పంచాయతీరాజ్ సంస్థఏర్పాటుకు ప్రయత్నించాయి.భారత దేశంలో 1959 అక్టోబరు 2న రాజస్థాన్‌లోని నాగూర్ జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థను లాంచనంగా ప్రారంభించారు. రాజస్థాన్ రాష్ట్రంలో, నాగోర్ జిల్లాలోని, సికార్ అనే ప్రాంతంలో ఈ విధానా న్ని ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ప్రారంభిస్తూ చేసిన వ్యాఖ్యానం…''నేడు ప్రారంభమ వుతున్న స్థానిక స్వపరిపాలనా సంస్థలు భారత ప్రజాస్వామ్యానికి ప్రాతిపదికగా పని చేస్తూ జాతి నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ, భవిష్యత్ నాయకత్వానికి పాఠశాలలుగా తోడ్పడతాయి''. మూడు అంచెల విధానాన్ని ప్రారంభించిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 1959, నవంబరు 1న ఆంధ్రప్రదేశ్లోని రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వద్ద నీలం సంజీవ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నెహ్రూ ప్రారంభించారు. బల్వంతరాయ్ మెహతా కమిటీ చేసిన ముఖ్యమైన సిఫార్సులు… దేశంలో 3 అంచెల పంచాయతీ రాజ్ విధానం ఏర్పాటు చేయాలి. 1) జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్, 2) బ్లాకు స్థాయిలో పంచాయతీ సమితి, 3) గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీప్రజల భాగస్వామ్యం కల్పించడానికి పంచాయతీరాజ్ వ్యవస్థను నెలకొల్పాలి. గ్రామ పంచాయతీ వ్యవస్థకు ప్రత్యక్ష ఎన్నిక లను నిర్వహించాలి. ఈ ఎన్నికలు పార్టీ ప్రాతిపదికన కాకుండా, స్వతంత్ర ప్రాతిపదికపై జరపాలి. స్థానిక సంస్థలకు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి నియమబద్ధంగా ఎన్నికలు జరపాలి. స్థానిక సంస్థలకు తగిన అధికారాలను, ఆర్థిక వనరులను సమకూర్చాలి. భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పథకాలన్నీ స్థానికసంస్థల ద్వారానే నిర్వహించాలి. స్థానిక స్వపరిపాలనలో జిల్లా కలెక్టరు కీలకపాత్ర పోషించాలి. కింది స్థాయి లో మినహాయించి, మాధ్యమిక, ఉన్నత స్థాయిల్లో పరోక్ష ఎన్నికలు నిర్వహించాలి. అధికారాల, పరి పాలనా, వనరుల, ప్రణాళికా, ప్రజాస్వామ్య వికేంద్రీకరణలు జరగాలి. పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్లు మంజూరు చేయాలని బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సూచించింది. స్థానిక సమస్యలను స్థానికంగా పరిష్కరించడం, ప్రజలను రాజకీయంగా చైతన్యం చేయడం పంచాయతీ రాజ్ వ్యవస్థ యొక్క ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్య సాధన కోసం స్వాతంత్ర్యానంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తనవంతు కృషి చేస్తూనే ఉన్నాయి.




# కృత్రిమ మేధతో కష్టకాలం!

'ఉద్యోగం పురుష లక్షణం' అన్నది ఒకప్పటి పెద్దల మాట. మగవాడు ఏదో ఒక ఉద్యోగం చేయాలన్నది అప్పటి పెద్దల భావన. కాస్తో కూస్తో చదువుకొన్నవాడు ఉద్యోగం కోసం వెంపర్లాడకుండా వ్యవసాయం లేదా కుల వృత్తో చేసుకునేవాడు. అదే ఇంటర్ లేదా డిగ్రీ దాకా చదువుకొన్నవాడయితే ఏ టీచరుగానో లేదా ప్రభుత్వ కార్యాలయాల్లో క్లర్క్ గానో లేదా కాస్త పైస్థాయి ఉద్యోగంలోనో స్థిరపడాలనుకునే వాడు. కార్యాలయాల్లో కాస్త పని ఒత్తిడి ఉన్నా నెల తిరిగే సరికి జీతం కళ్ల చూస్తామనే ధీమా ఉండేది. అలా ఏ ముప్పై ఏళ్లో, అంతకుపైబడి ఒకే శాఖలోనో, కార్యాలయంలోనే పని చేసి రిటైర్ అయ్యేవాళ్లు. ఇలాంటి బలమైన వేతన జీవుల వర్గం సమాజంలో ఉంటూ వచ్చింది. అయితే ఇప్పుడు ఈ వర్గం క్రమేణా కనురుగయ్యే స్థితి వస్తోంది అని నిపుణులు అంటున్నారు. వీరి స్థానాన్ని ఆటోమేషన్, ఏఐగా పిలుచుకునే కృత్రిమ మేధస్సు ఆక్రమించనుందనేది వారి అంచనా. భారత దేశం ఈ కొత్త దశలోకి ప్రవేశించిందని వారు అభిప్రాయం. మన తల్లిదండ్రులు ఒకే సంస్థలో 30 ఏళ్లు పని చేసిన పాత విధానం అంతరించపోనుంది. భారతీయ మధ్య తరగతి నిర్మాణం, ఉద్యోగ వ్యవస్థ ఇక ఎంతో కాలం మనజాలదు' అని ప్రముఖ మార్కెట్ నిపుణుడు, పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సేవల సంస్థ మార్సెలస్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ వ్యవస్థాపకుడు సౌరభ్ ముఖర్జియా అంటున్నారు. ఆయన మాటల్లో చెప్పాలంటే వైట్‌కాలర్ ఉద్యోగులు చేసే పనుల్లో చాలా వరకు ఇప్పుడు కృత్రిమమేధ చేసేస్తోంది. తమ కోడిరగ్‌లో మూడిరట ఒక వంతు కృత్రిమ మేధ చేసేస్తోందని ఇప్పటికే గూగుల్ సంస్థ అంటోంది. భారతీయ ఐటి, మీడియా, ఫైనాన్సింగ్ రంగాల్లోనూ ఇదే పరిస్థితి వస్తోంది. టెక్నాలజీ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కారణంగా మధ్యస్థాయి కెరీర్ అవకాశాలు క్రమంగా కనుమరుగయ్యే సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని కూడా ఆయన గుర్తు చేస్తున్నారు. అంటే రాబోయే రోజుల్లో ఉదయం 10.00 గంటలకు ఆఫీసుకు వెళ్లి సాయంత్రం 5 గంటల దాకా ఫ్యాన్ కింద కూర్చొని పని చేసి ఒకటో తేదీ నాటి కల్లా ఠంచనుగా జీతం తీసుకుంటూ నిశ్చింతగా జీవితం గడిపేసే వేతన జీవులు ఇకపై క్రమేణా తగ్గిపోతారన్న మాట. కంప్యూటర్లు, కృత్రిమ మేధ వారి పని చేసేస్తాయేమో! అందుకే గత కొన్నేళ్లుగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగుల ఖాళీలను కూడా భర్తీ చేయడం లేదు.

ప్రభుత్వ ఉద్యోగమనేది అందని మానిపండులాగా మారడంతో నిరుద్యోగులు సైతం ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ప్రైవేటు ఉద్యోగాలను వెతుక్కొంటున్నారు. కాని నిరుద్యోగులు లక్షల్లో ఉండడంతో ఆ ఉద్యోగాలు కూడా కొంత మంది అదృష్టవంతులకే దక్కుతున్నాయి. మిగిలిన వారు అటు ఉద్యోగం దొరక్క, ఇటు వేరే పని చేయడం చేతకాక 'రెంటికీ చెడ్డ రేవడి' గా మారిపోతున్నారు. కొందరైతే నిరాశా నిస్పృహలకు లోనై ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్నారు. అయితే దీనికి ఎవరినీ నిందించాల్సిన పని లేదు. కాలం తెచ్చిన మార్పు ఇది. అందుకే ప్రభుత్వం సైతం ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఉద్యోగాలను సృష్టించే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా మారాలని విద్యావంతులైన నిరుద్యోగులకు సలహా ఇస్తోంది. ఆ దిశగా చర్యలు కూడా తీసుకుంటోంది. ఫలితంగా ఇప్పుడు గత కొన్నేళ్లుగా ప్రభుత్వం చెప్పుకోదగ్గ విజయాలను కూడా సాధించింది. దీన్నే 'జామ్ ట్రినిటీ'గా వ్యవహరిస్తున్నారు. జన్‌ధన్, ఆధార్, మొబైల్ ఈ మూడిరటి సహకారంతో కొత్త ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు తయారవుతున్నారు. స్టార్టప్‌లు అలాంటి వాటిలో ప్రధానమైనవి. అలాగే ఇంటి వద్దే కూర్చుని వేలాది రూపాయలు ఆర్జించే స్థాయికి చాలా మంది చేరుకుంటున్నారు. ఇప్పుడు తక్కువ ఆదాయ వర్గాల వారికి సైతం బ్యాంకులు, ప్రభుత్వాలు అందించే సబ్సిడీ, రుణ పథకాలకు సంబంధించిన సమాచారం సులువుగా లభించడంతో వాటి సహాయంతో స్వయంగా వ్యాపార వేత్తలు, పారిశ్రామిక వేత్తలుగా మారుతున్నారు. ఇదే స్ఫూర్తిని కార్పొరేట్ కెరీర్‌లలోనూ కొనసాగించినట్లయితే లక్షలాది మంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు తయారవుతారని, దేశం అభివృద్ధికి మరో కొత్త చోదకశక్తిగా మారుతారని నిపుణులు అంటున్నారు. నిలకడైన జీవితం, నెల తిరిగే సరికి జీతం అందుకునే మనస్తత్వం నుంచి భారతీయ సమాజం మారాల్సిన అవసరం ఉందని కూడా వారు సలహా ఇస్తున్నారు. మనది డబ్బుతో అన్నింటినీ అంచనా వేసే సమాజం. మీరు పొందే వేతనంతో మీ సక్సెస్‌ను అంచనా వేస్తుంటారు. ఈ మనస్తత్వం ఇకపై మారాల్సిన అవసరం ఉంది. కేవలం ప్రతినెలా వచ్చే ఆదాయం కాకుండా సంతోషం కోసం కొత్త మార్గాలను అన్వేషించుకోవలసిన అవసరం ఉంది. మన పిల్లలను కేవలం ఉద్యోగాల కోసం ఎదురు చూసే పిల్లలుగా తయారు చేయడం ఇకపై మానుకోవడం మంచిది. ఎందుకంటే, రాబోయే రోజుల్లో ఉద్యోగాలు అనేవి ఉండవేమోనని నిపుణుల అభిప్రాయం. మరి ఆ స్థితికి భారతీయులు మారుతారా! అలాంటి పరిస్థితి ఎన్నేళ్లలో వస్తుంది? ఈ ప్రశ్నలకు కాలమే సమాధానం చెప్పాలి.

# దండకారణ్యంలో ఆగని హత్యాకాండ

'హింస ద్వారా హింసను ఎప్పటికీ ఆపలేరు. ప్రేమ ద్వారా మాత్రమే హింసను జయించగలం. ఇది శాశ్వతమైన సత్యం' అని బుద్ధుడు అన్నారు. 'ప్రజలే అసలైన హీరోలు, అయితే వారిని అణచివేస్తే తిరుగుబాటు తప్పదు' అని మావో అన్నారు. ఇద్దరి మాటలూ అహింస, ప్రేమ, శాంతి మార్గమే మానవ మనుగడకు అనుసరణీయమని చెబుతున్నాయి. ఆది వాసీల జల్, జంగల్, జమీన్, ఇజ్జత్‌ల కోసం మావోయిస్టులు చేస్తున్న పోరాటాన్ని కేంద్ర ప్రభుత్వం అందుకు విరుద్ధంగా అత్యంత దారుణంగా అణచివేస్తోంది. 'ఆపరేషన్ కగార్' పేరుతో అది సాగిస్తున్న సైనిక చర్యతో దండకారణ్యం అగ్నిగుండంలా రగులుతోంది.



ఎన్‌కౌంటర్లు, వాయుసేన దాడులతో ఈ ప్రాంతాన్ని మరింత రక్తసిక్తం చేస్తోంది. చత్తీస్‌గఢ్‌తో మొదలై మహారాష్ట్ర, ఒడిశా, జార?ండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు విస్తరించిన ఈ దుర్మార్గపు యుద్ధం అమాయక ఆదివాసీల జీవితాలను బలి గొంటోంది. సొంత ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి ప్రభుత్వం ఏం సాధిస్తుంది? ఇది కేవలం దూకుడు, ఆత్మరక్షణ శక్తుల మధ్య పోరాటం కాదు. ఇది భారత ప్రభుత్వం తన కార్పొరేట్ అనుకూల విధానాలను రుద్దడానికి సాగిస్తున్న ఏకపక్ష యుద్ధం. ఈ హింసాత్మక వాతావరణంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి శాంతి చర్చలే ఏకైక మార్గమని మావోయిస్టులు చేస్తున్న ప్రకటన వారి చిత్తశుద్ధికి నిదర్శనం. సాయుధ పోరాటం కంటే ఇతర శాంతియుత మార్గాల్లోనూ ప్రజల ప్రయోజనాలను సాధించవచ్చని వారు విశ్వసిస్తున్నారు.బుద్ధుడు, మావో ఆలోచనా విధానాలను పాటిస్తున్నారు. ఒకవైపు శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటిస్తున్నా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం చర్చలకు ముందుగానే మావోయిస్టులు లొంగిపోవాలనే షరతు విధించడం అత్యంత హాస్యాస్పదమైన విషయం. ప్రభుత్వం ముందుగా చర్చలకు వచ్చి మిగిలిన అంశాలను తేల్చాక కదా లొంగిపోవాలనే డిమాండ్ పెట్టేది. ఈ పోరాటంలో భారత ప్రభుత్వం సామాన్య ప్రజలను నేరుగా లక్ష్యంగా చేసుకుంటోందని మావోయిస్టులు అంటున్నారు. పైకి ఇది మావోయిస్టులకు వ్యతిరేకంగా జరుగుతున్నట్టు చిత్రీకరిస్తున్నా 'ఆపరేషన్ కగార్' కారణంగా చనిపోతున్న వారిలో దాదాపు ముప్పావు వంతు మావోయిస్టులు కాని, నిరాయుధులైన పౌరులేనని వారు వాదిస్తున్నారు. మధ్య భారతదేశంలో సహజ వనరులను కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టేందుకే భారత ప్రభుత్వం ఈ యుద్ధాన్ని ప్రారంభించిందని శాంతి చర్చల కమిటీ కూడా తీవ్రంగా ఆరోపిస్తోంది. ఆ ప్రాంతాల్లో తరతరాలుగా నివసిస్తున్న ఆదివాసీలను తుడిచిపెట్టి, భారతదేశాన్ని ఆదివాసీ ముక్త దేశంగా మార్చడమే ప్రభుత్వ అసలు లక్ష్యమని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది బలగాలు, వందలాది సైనిక శిబిరాల మధ్య నలిగిపోతున్న ఆదివాసీల జీవితాలు క్షణక్షణం ప్రమాదంలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ నేపథ్యంలో మావోయిస్టు పార్టీ తమ దండకారణ్య కమిటీ చేసిన ప్రతిపాదనలను చత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి పంపింది. చత్తీస్‌గఢ్‌తో పాటు మహారాష్ట్ర, ఒడిశా, జార?ండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు కూడా వెంటనే శాంతి చర్చలకు రావాలని మావోయిస్టులు విజ్ఞప్తి చేస్తున్నారు. 'అణచివేతకు గురైన ప్రజలు, అణగారిన వర్గాలు, అణచివేతకు గురైన జాతీయతలకు వ్యతిరేకంగా 'కగార్' యుద్ధం జరుగుతోంది' అని మావోయిస్టులు కుండబద్దలు కొట్టినట్టు స్పష్టం చేస్తున్నారు. ఇది కేవలం మావోయిస్టులకు, ప్రభుత్వానికి మధ్య జరుగుతున్న సాధారణ వివాదం కాదు. జనవరి 2024 నుంచి 'ఆపరేషన్ కగార్' పేరుతో కొనసాగుతున్న ఈ మారణహోమంలో ఇప్పటివరకు 400 మందికి పైగా అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ మానవ విధ్వంసానికి వ్యతిరేకంగా దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగానూ గళాలు వినిపిస్తున్నాయి. ఐక్యరాజ్యసమితిలో సైతం భారతదేశంలో ఆదివాసీల హక్కుల ఉల్లంఘన తీవ్రంగా చర్చకు వచ్చింది. ఈ దారుణమైన యుద్ధంలో భారత ప్రభుత్వం కేవలం తన సైనిక బలగాలనే కాకుండా ఆదివాసీ యువతను సైతం నియమించి, వారిచేత ఇతర ఆదివాసీలను చంపిస్తోంది. బలవంతంగా లొంగిపోయిన నక్సలైట్లను కూడా ప్రభుత్వ అణచివేత వ్యూహంలో భాగంగా ఉపయోగించే ప్రమాదం ఉంది. ఇది ఆ ప్రాంతంలో అంతర్యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తోంది. గత ఏడాది ప్రధాని నరేంద్ర మోడీ ఆస్ట్రియా పర్యటన సందర్భంగా వియన్నాలో జరిగిన కమ్యూనిటీ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత్ బుద్ధుడిని ఇచ్చిందని, యుద్ధాన్ని కాదని ప్రపంచానికి గర్వంగా చెప్పగలమని అన్నారు. అంతేకాదు భారతదేశం ఎప్పుడూ శాంతి గురించి మాట్లాడుతుందన్నారు. మరి ఆయన ప్రభుత్వం దేశంలో చేస్తున్నదేమిటని ప్రపంచ దేశాలు ప్రశ్నిస్తున్నాయి. సొంత ప్రజలను సొంత ప్రజలపైనే ఉసిగొల్పుతున్న ప్రభుత్వ దుర్మార్గపు చర్య ఇది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో ఏర్పడిన శాంతి చర్చల కమిటీ తక్షణమే కాల్పుల విరమణ పాటించి శాంతి చర్చలకు రావాలని ప్రభుత్వానికి, మావోయిస్టులకు విజ్ఞప్తి చేసింది. ఇప్పుడు మరోసారి హైదరాబాద్‌లో ఏర్పడిన శాంతి చర్చల కమిటీ చేసిన ప్రతిపాదనకు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సానుకూలంగా స్పందించింది. ప్రజల ప్రయోజనాలను కేవలం సాయుధపోరాటం ద్వారానే కాకుండా ఇతర శాంతియుత మార్గాల్లోనూ సాధించవచ్చని వారు స్పష్టం చేశారు. తీవ్రమైన పోరాటంలో చిక్కుకున్నా మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధంగా ఉండడం వారి రాజకీయ పరిణతిని, ప్రజలపట్ల వారికున్న నిబద్ధతను తెలుపుతోంది. కేవలం ఆదివాసీల గురించే కాకుండా ఆదివాసీయేతర ప్రజల ప్రయోజనాల గురించి కూడా వారు ఆలోచిస్తున్నారు. శాంతి చర్చలకు అనుకూలమైన వాతావరణం ఏర్పడితే, పాలకుల అభివృద్ధి నమూనా తెచ్చిన మారణహోమం, రాజ్యాంగ పాలనలో నెలకొన్న సామాజిక, సాంస్కృతిక ఆందోళనల గురించి కూడా చర్చించడానికి వారు సిద్ధంగా ఉన్నారు. మతపరమైన మైనారిటీలపై జరుగుతున్న వివక్ష, ఆదివాసీ, ఆదివాసీయేతర ప్రజల సాంస్కృతిక సంప్రదాయాల రక్షణ గురించి వారు గళం విప్పుతున్నారు. పౌరుల ప్రాణాలకు అత్యంత విలువనిస్తూ, మావోయిస్టులు శాంతి చర్చలకు సుముఖత వ్యక్తంచేయడం వారి మానవత్వాన్ని చాటుతోంది. ఆరు రాష్ట్రాల్లో భీకర యుద్ధం కొనసాగుతున్నా, పౌర సమాజం హృదయపూర్వక పిలుపునకు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ వెంటనే స్పందించడం గమనార్హం. చర్చలతో తమకు లాభం చేకూరుతుందా లేదా అనే స్వార్థపూరిత ఆలోచనను పక్కనబెట్టి, శాంతి ప్రతిపాదన వచ్చినప్పుడల్లా మావోయిస్టులు సానుకూలంగా స్పందించడం వారి చిత్తశుద్ధిని, ప్రజల పట్ల వారికున్న బాధ్యతను తెలుపుతోంది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# అమెరికా భజనలోనే పరితపిస్తున్న మోడీ పరివారం



అమెరికాలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా ఆయన మొహం మీదనే టారిఫ్‌లు తగ్గించే ప్రసక్తే లేదంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ తెగేసి చెప్పినా..మోడీలో ఇసుమంతైనా చలనం రాలేదు. అమెరికా చెప్పిన ప్రతిదానికీ ఊకొట్టడమే కాకుండా సుంకాలు ఆయా దేశాల విధానపర నిర్ణయాలంటూ అమెరికాను సమర్థించేందుకు కూడా బిజెపి నేతలు సిగ్గుపడిరది లేదు. ఈ క్రమంలోనే అమెరికా ఉపాధ్యక్షులు వాన్స్‌తో పాటు ట్రంప్ మిత్రుడు, టెస్లా అధినేత ఎలన్ మస్క్‌ను భారత్‌కు ఆహ్వానించి మోడీ సర్కార్ అమెరికా భజనలో పరితపిస్తోంది. సింగపూర్ లాంటి చిన్నచిన్న దేశాల అధినేతల సైతం ట్రంప్ తీరును, అమెరికా నైజాన్ని కడిగిపారేస్తుండగా మోడీ సర్కార్ మాత్రం 'పెద్దన్న' పట్ల వినయవిధేయతలనే చాటుకోవడం సిగ్గుచేటు అని విమర్శకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్ ఆ దేశ ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగం నుంచి మోడీ సర్కార్ ఎన్నో పాఠాలు నేర్చుకోవాలని నెటిజన్లు హితవు పలుకుతున్నారు. అమెరికా తీరును ఎండగట్టిన లారెన్స్ ప్రసంగం ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. అందులో ఆయన ఏమన్నారంటే.. సుంకాలపై ట్రంప్ నిర్ణయాల ను ఆయన భూకంపంగా అభివర్ణించారు. సింగపూర్ వంటి చిన్న దేశాలను అణచివేసే నిర్ణయాలుగా వాటిని పేర్కొన్నారు. ఇక స్వేచ్ఛా వాణిజ్య యుగం ముగిసినట్లేనని పేర్కొన్నారు. ''ట్రంప్ విధానం మరింత ఏకపక్ష, రక్షణాత్మక, ప్రమాదకరమైంది. మనం ఒక కొత్త దశలోకి ప్రవేశిస్తున్నాము. ఇంతకాలం సింగపూర్ 10 బేస్ టారిఫ్ శ్రేణీలో ఉంది. దేశం వారీగా వారి స్వంత ఇష్టపడే నిబంధనలపై మాత్రమే వ్యాపారం చేయడం ద్వారా అన్ని దేశాలకు, ముఖ్యంగా సింగపూర్ వంటి చిన్న దేశాలకు ఇబ్బందిని కలిగిస్తుంది. ఇది పూర్తి స్థాయి ప్రపంచ వాణిజ్య యుద్ధానికి దారి తీస్తుంది. ప్రస్తుత పరిస్థితి ఎలా ఉంటుందో ఎవరూ చెప్పలేరు.. కానీ ప్రమాదాల గురించి మనం స్పష్టంగా ఉండాలి. సింగపూర్ ప్రతీకార సుంకాలకు దూరంగా ఉంటుంది. కానీ ఇతర దేశాలు అదే సంయమనాన్ని చూపించకపోవచ్చు. మనకు ఒకప్పుడు తెలిసిన ప్రపంచ ప్రశాంతత. స్థిరత్వం తిరిగి రాదు.'' అని వాంగ్ పేర్కొన్నారు.










# అమెజాన్, వాల్‌మార్ట్‌లపై నిబంధనలకు పాతరేయాలి

భారత రిటైల్ రంగం, చిరు వ్యాపారాలు తీవ్ర ప్రమాదంలో పడేలా అమెరికా ఒత్తిడి ప్రారంభమైంది. తమ దేశానికి చెందిన అమెజాన్, వాల్‌మార్ట్ లాంటి ఇకామర్స్ సంస్థలపై ఇండియా విధిస్తోన్న ఆంక్షలను పూర్తిగా ఎత్తివేయాలని పట్టుపడుతోందని డొనాల్డ్ ట్రంప్, పరిశ్రమ ఎగ్జిక్యూటివ్స్, లాబీయిస్టులు, యుఎస్ ప్రభుత్వ అధికారుల్ని ఉటంకిస్తూ ఫైనాన్షియల్ టైమ్స్ మంగళవారం ఓ కథనం ప్రచురించింది. భారత్ నుంచి దిగుమతి చేసుకుంటున్న ఉత్పత్తులపై ఇటీవల 26 శాతం టారిఫ్‌ను విధించిన విషయం తెలిసిందే. దీన్ని తాత్కాలికంగా వాయిదా వేసినప్పటికీ.. ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా యుఎస్ ఇ కామర్స్ సంస్థలపై అమలు చేస్తోన్న పలు నిబంధనలను తొలగించాలని చర్చల్లో అమెరికా ఒత్తిడి చేసిందని తెలుస్తోంది.భారత్‌కు చెందిన ఇకామర్స్ రంగంలోని సంస్థలకు ఇస్తున్న స్థాయిలోనే మిగితా అన్ని సంస్థలకు సమాన అవకాశాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. గతేడాది వాల్‌మార్ట్ అధినేత మెక్‌మిలన్ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో సమావేశమై భారత్‌లో ఈ కామర్స్ కంపెనీలపై ప్రభుత్వం విధించిన నిబంధనలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. భారత్‌లో అన్ని సంస్థలకు ఒకే విధానాన్ని అమలు చేసేలా చూడాలని కోరారు. భారత్‌లో ఇకామర్స్ మార్కెట్ విలువ 125 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.10 లక్షల కోట్లు)గా ఉంది. ఇందులో అమెజాన్, వాల్‌మార్ట్‌కు చెందిన ఫ్లిప్‌కార్ట్ కీలక వాటాను కలిగి ఉన్నాయి. అమెజాన్‌కు 4 కోట్లు, ఫ్లిప్‌కార్ట్‌కు 5 కోట్ల చొప్పున డైలీ యాక్టివ్ వినియోగదారులున్నారు. అమెజాన్ 32 శాతం, ఫ్లిప్‌కార్ట్ 38 శాతం చొప్పున మార్కెట్ వాటాను కలిగి ఉన్నాయి. భారత్‌లో విదేశీ ఇకామర్స్ సంస్థలు ఇతరులు తయారు చేసిన వస్తువులను మాత్రమే విక్రయించాలని ప్రధాన నిబంధన ఉంది. విదేశీ యాజమాన్యంలోని ఆన్‌లైన్ కంపెనీలు ఇన్వెంటరీ కలిగి ఉండటంతో పాటు, వినియోగదారులకు నేరుగా అమ్మడంపై నిషేధాలు ఉన్నాయి. కాగా.. దేశీయ కంపెనీలు సొంతంగా తయారు చేసుకున్న ఉత్పత్తులను విక్రయించుకోవడానికి వీలుంది. దీన్ని ప్రధానంగా అమెరికా తప్పు పడుతోంది. దీనిని టారీఫేతర అడ్డంకిగా అమెరికా ఆరోపిస్తోంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో పరిమితిని కూడా ఇలానే పోలుస్తోంది. ఈ నేపథ్యంలో భారత్‌తో చర్చల సమయంలో తమ దేశ ఇకామర్స్ దిగ్గజాల అభిప్రాయాలు, డిమాండ్‌లను అమెరికా చాలా జాగ్రత్తగా భారత్‌లో అమలు చేయడానికి ప్రయత్నిస్తోందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఓ అధికారి పేర్కొన్నట్లు ఫైనాన్సీయల్ టైమ్స్ వెల్లడిరచింది. ఈ క్రమంలోనే భారత ఇకామర్స్ మార్కెట్‌ను తమ సంస్థలకు అనుకూలంగా మరింతగా తెరవాలని భారత్‌పై ఒత్తిడి తీసుకొస్తోందని తెలుస్తోంది.

# ఎయిర్‌టెల్ చేతికి అదానీ స్పెక్ట్రం




అదానీ గ్రూపునకు చెందిన స్పెక్ట్రంను భారతీ ఎయిర్‌టెల్ సంస్థ స్వాధీనం చేసుకుంది. భారతీ ఎయిర్‌టెల్ తన అనుబంధ సంస్థ భారతీ హెక్సాకామ్‌తో కలిసి అదానీ డేటా నెట్‌వర్క్స్‌కు చెందిన 26గిగాహెడ్జ్ బ్యాండ్‌లోని 400 మెగాహెర్జ్ స్పెక్ట్రమ్‌ను వినియోగించుకునేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. తద్వారా ఎయిర్‌టెల్ తన 5జి సామర్థ్యాలను, నెట్‌వర్క్ కెపాసిటీని పెంచుకోనుంది. నియంత్రణ సంస్థల ఆమోదానికి లోబడి ఈ లావాదేవీ పూర్తి కానుందని ఆ సంస్థ పేర్కొంది. 2022లో జరిగిన స్పెక్ట్రం వేలంలో అదానీ డేటా నెట్‌వర్క్స్ రూ.212 కోట్లతో 400 మెగాహెడ్జ్స్ స్పెక్ట్రంను దక్కించుకుంది. గుజరాత్, ముంబయి, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, కర్నాటక, తమిళనాడులోని ఈ స్పెక్ట్రంను ఇక ఎయిర్‌టెల్ ఉపయోగించుకోనుంది. కాగా ఎంత మొత్తానికి ఈ స్పెక్ట్రం క్రయ, విక్రయం జరిగిందనే విషయాన్ని ఇరు సంస్థలు వెల్లడిరచకపోవడం గమనార్హం.

# కన్జూమర్ డ్యూరబుల్స్ రుణాలతో పూనావాలా ఫిన్‌కార్ప్

సైరస్ పూనావాలా గ్రూప్ ఆధీనంలోని నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థ పూనావాలా ఫిన్‌కార్ప్ లిమిటెడ్ (పీఎఫ్‌ఎల్) కన్జూమర్ డ్యూరబుల్స్ రుణాల రంగంలోకి అడుగుపెట్టింది. కస్టమర్లకు సులభ కొనుగోళ్ల కోసం డిజిటల్ ఈఎంఐ కార్డులతో ముందస్తుఆమోదిత రుణ పరిమితులను అందిస్తూ, రిటైల్ రుణాలలో వేగంగా వృద్ధి చెందుతున్న ఈ విభాగంలో బలమైన స్థానం సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. సాంకేతికత ఆధారిత తక్షణ రుణ సేవలు, డిజిటల్ ఆన్‌బోర్డింగ్ ద్వారా కస్టమర్ బేస్‌ను విస్తరించేందుకు పీఎఫ్‌ఎల్ నిర్ణయించింది. ఈ రుణాలు తీసుకున్నవారు వ్యక్తిగత రుణాలు, బీమా వంటి ఇతర ఆర్థిక ఉత్పత్తులకు సంభావ్య క్లయింట్లుగా మారే అవకాశం ఉంది, ఇది బహుముఖ వ్యాపార వృద్ధికి తోడ్పడుతుంది. ''ఈ కొత్త ఉత్పత్తి కేవలం రుణ ఆఫర్ కాదు. రిటైల్ వ్యాపారాన్ని వేగవంతంగా, లాభదాయకంగా విస్తరించే వ్యూహాత్మక ఆయుధం. కోట్లాది కొత్త కస్టమర్లకు చేరువై, విభిన్న ఆర్థిక సేవలను అందించే అవకాశం ఇది'' అని పీఎఫ్‌ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ ద సీఈవో అరవింద్ కపిల్ పేర్కొన్నారు. భారత్‌లో ప్రముఖ స్వతంత్ర వెల్త్, అసెట్ మేనేజ్‌మెంట్ సంస్థ 360 వన్ డబ్ల్యూఏఎం, స్విట్జర్లాండ్‌కు చెందిన గ్లోబల్ వెల్త్ మేనేజ్‌మెంట్, యూనివర్సల్ బ్యాంకింగ్ దిగ్గజం యూబీఎస్‌తో వ్యూహాత్మక ఒప్పందం కుదుర్చుకుంది. స్థానిక నైపుణ్యంతో 360 వన్, అంతర్జాతీయ అనుభవంతో యూబీఎస్ కలిసి క్లయింట్లకు వెల్త్ మేనేజ్‌మెంట్ సేవలను అందిస్తాయి. ఈ ఒప్పందం ద్వారా ఆన్‌షోర్, ఆఫ్‌షోర్ వెల్త్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్ రెండు సంస్థల క్లయింట్లకు అందుబాటులోకి వస్తాయి. అసెట్ మేనేజ్‌మెంట్ ఉత్పత్తులు, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ సేవలలో సహకారాన్ని కూడా పరిశీలిస్తాయి. 360 వన్ తన అనుబంధ సంస్థల ద్వారా భారత్‌లో యూబీఎస్ ఆన్‌షోర్ వెల్త్ మేనేజ్‌మెంట్ వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోనుంది.





# బంగారం ధరలు ఆల్‌టైమ్ హైకి

బంగారం ధరలు ఆల్‌టైమ్ హైకి చేరుకున్నాయి. పది గ్రాముల పసిడి ధర జిఎస్‌టితో కలిపి రూ.1 లక్ష మార్క్‌ను దాటింది. సోమవారం 10 గ్రాముల పసిడి ధర రూ.1,02,794 కి చేరిం ది. దేశ రాజధాని ఢల్లీలో బంగారం రూ.99,800 వద్ద ట్రేడ్ అవుతూ కనిపించింది. ఇది జిఎస్‌టితో కలిపి రూ.లక్ష పైనే ఉంటుంది. గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ పసిడి ధర రూ.3,405 డాలర్లకు పెరిగింది. ఈ కారణంగానే భారత మార్కెట్లో వీటి ధర ఒక్కసారిగా జంప్ చేశాయి. హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల బంగారం (24 క్యారెట్) ధర రూ. 99,660 వద్ద ఉంది. అమెరికా, చైనా మధ్య వాణి జ్య యుద్ధం అనిశ్చితి, డాలర్ బలహీనపడడం వల్ల బంగారం ధర పెరుగుతోంది. రెండు అగ్రరాజ్యాల మధ్య వాణిజ్య యుద్ధం అస్థిర అంతర్జాతీయ వాతావరణాన్ని సృష్టించింది. ఈ కారణంగానే సురక్షితమైన పెట్టుబడి ఎంపిక అయిన బంగారం ధర గణనీయంగా పెరుగుతోంది. పెట్టుబడిదారులు పెద్ద మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేయడంతో పసిడికి డిమాండ్ భారీగా పెరిగింది. సోమవారం ఫ్యూచర్స్ మార్కెట్ ప్రారంభమైన వెంటనే బంగారం ధర పెద్ద ఎత్తున పెరిగింది. ఈ ధరలో కొనడం ఇప్పుడు సామాన్యులకు అందనంత దూరంలో ఉన్నట్లు కనిపిస్తోంది. అక్షయ తృతీయ ఏప్రిల్ 30న రాబోతోంది. ఈ రోజు బంగారం కొనుగోలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఆ రోజు బంగారం ధర లక్ష దాటుతుందని అంచనా వేశారు. కానీ అంతకుముందే బంగారం ధర లక్ష దాటింది. దీంతో అక్షయ తృతీయ నాడు బంగారం ధర కొత్త గరిష్ట స్థాయికి చేరుకునే అవకాశం ఉంది. జనవరి నుంచి బంగారం ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. జనవరి 1న 24 క్యారెట్ల బంగారం రేటు 10 గ్రాములకు రూ.77,577 ఉండగా, జనవరి 31న ఇది రూ.83,107కి చేరుకుంది. ఆ తర్వాత బంగారం ధర ఇప్పుడు 10 గ్రాములకు 99,500కి చేరుకుంది. రాబోయే కాలంలో బంగారం ధర పెరుగుతూనే ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# ఫ్రీ ఏసీల స్కీమ్‌పై కేంద్రం స్పష్టత

ప్రజలకు ఉచిత ఎయిర్ కండిషనర్లు (ఏసీలు)ను అందిస్తామని హామీ ఇస్తూ ప్రభుత్వం 'పీఎం మోదీ ఏసీ యోజన 2025' అనే కొత్త పథకాన్ని ప్రారంభించిందని సోషల్ మీడియాలో ఓ వార్త వైరల్ అవుతోంది. ఈ పథకం కోసం నమోదు చేసుకునే అవకాశాన్ని ఇచ్చారని, నమోదు చేసుకున్న వ్యక్తులు 30 రోజుల్లోపు 5 స్టార్ ఏసీ డెలివరీ పొందవచ్చని ఆ వార్తలో ఉంది. ఈ పథకం కోసం 1.5 కోట్ల ఏసీలు సిద్ధం చేశారని, ఈ నేపథ్యంలో భారతదేశంలో భారీగా ఏసీల కొరత ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు యూపీఎస్సీ మేటర్స్ అనే ఇన్‌స్టా పేజీలో ఈ పోస్ట్ చేసింది. 18 ఏళ్లు పైబడిన వారు ఉచితంగా 5స్టార్ ఏసీను పొందేందుకు అర్హులని ఆ పోస్ట్‌లో ఉంది. ముఖ్యంగా ఏసీలు లేనివారికి 50 శాతంతగ్గింపు పొందవచ్చని పేర్కొంది. అయితే ఆ పోస్ట్‌లోని లింక్ క్లిక్ చేస్తే వినియోగదారులు రిజిస్ట్రేషన్ కోసం బీఎస్ఈఎస్ యమునా పవర్ లిమిటెడ్ వెబ్‌సైట్‌కు వెళ్తుంది.అయితే ఈ వైరల్ పోస్ట్‌ను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చింది. పీఐబీ అధికారిక హ్యాండిల్ ఈ మేరకు ఓ పోస్ట్ చేసింది. సోషల్ మీడియాలో విస్తృతంగా షేర్ అవుతున్న ఒక పోస్ట్ 'పీఎం మోదీ ఏసీ యోజన 2025' అనే కొత్త పథకం కింద ప్రభుత్వం ఉచితంగా 5స్టార్ ఎయిర్ కండిషనర్లను అందిస్తుందని, అలాగే 1.5 కోట్ల ఏసీలు ఇప్పటికే సిద్ధం చేశారనే వార్త ఫేక్ అని స్పష్టం చేసింది.పీఐబీ ఫ్యాక్ట్ చెక్ డేటా ప్రకారం ఈ తరహా పథకమే లేదని పేర్కొంది. కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ నేతృత్వంలోని విద్యుత్ మంత్రిత్వ శాఖ అలాంటి పథకాన్ని ప్రకటించలేదని పేర్కొన్నారు.





# 'వీరమల్లు'కు పవన్ గ్రీన్ సిగ్నల్?

హరిహర వీరమల్లు.. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కెరీర్లో అత్యంత ఆలస్యం అవుతున్న సినిమా. ఈ చిత్రాన్ని అనౌన్స్ చేసి ఐదేళ్లు దాటింది. ప్రకటించిన కొన్ని నెలలకే షూట్ కూడా మొదలుపెట్టారు. రెండు భాగాలుగా అనుకున్న ఈ చిత్రంలో పార్ట్-1 కూడా పూర్తి కాలేదు. పలుమార్లు షూటింగ్‌కు బ్రేక్ పడిరది. మధ్యలో దర్శకుడు కూడా మారాడు. కానీ ఎంతకీ సినిమా విడుదలకు సిద్ధం కావట్లేదు. చివరగా మే 9న రిలీజ్ అన్నారు. కానీ ఆ డేట్ దగ్గర పడుతోంది. సినిమా ఆ రోజు రిలీజయ్యే అవకాశమే కనిపించడం లేదు. ఇంకా ఒక కీలక షెడ్యూల్ చిత్రీకరణ మిగిలి ఉంది. దానికి పవన్ డేట్లు కేటాయించకపోవడంతో సినిమాను వాయిదా వేయడం అనివార్యమైంది.మళ్లీ వాయిదా అనేసరికి.. ఇప్పుడిప్పుడే సినిమా రిలీజ్ కాదని పవన్ అభిమానుల్లో నిరాశ వ్యక్తమైంది. కానీ ఇంతలో మళ్లీ ట్విస్ట్ చోటు చేసుకున్నట్లు తాజా సమాచారం. 'హరిహర వీరమల్లు' కోసం పవన్ కాల్ షీట్స్ కేటాయించాడట. మేలో ఇంకొన్ని రోజుల్లోనే పవన్ షూట్‌కు హాజరు కానున్నాడట. ఆయనో పది రోజులు వరుసగా చిత్రీకరణకు వస్తే బ్యాలెన్స్ షూట్ అంతా అయిపోతుంది. ఐతే పవన్ వచ్చే వరకు ఏదీ గ్యారెంటీ లేదు కాబట్టి కొత్త రిలీజ్ డేట్ ప్రకటించడం లాంటిదేమీ చేయట్లేదు చిత్ర బృందం. పవన్ చిత్రీకరణకు హాజరై గుమ్మడికాయ కొట్టాకే కొత్త డేట్ అనౌన్స్ చేస్తారట. అంతా అనుకున్నట్లుగా జరిగితే మే నెలాఖరులో లేదా జూన్ ప్రథమార్థంలో 'హరిహర వీరమల్లు' ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశముందట. మరోవైపు తన కోసం ఎదురు చూస్తున్న 'ఓజీ' టీంకు కూడా పవన్ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు తెలుస్తోంది.

# 'సారంగపాణి జాతకం' అందరికీ నచ్చుతుంది



"'సారంగపాణి జాతకం' సినిమా గతేడాది చివర్లోనే విడుదల కావాల్సి వుంది. కానీ కాస్త ఆలస్యంగా ఈనెల 25న విడుదల చేస్తున్నాం. కోర్ట్ లాంటి హిట్ తర్వాత మళ్లీ వెంటనే 'సారంగపాణి జాతకం' వస్తుండటం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాలో చూపించినట్లుగా కాదు కానీ. నేను కొంతవరకూ జాతకాలు నమ్ముతారు. ఇండస్ట్రీలో ఏదీ మన కంట్రోల్ ఉండదు. మంచి సినిమాను చేయాలని ప్రయత్నిస్తాం. ఫలితం మన చేతుల్లో ఉండదు. ఈ మూవీని ఎప్పుడో రిలీజ్ చేద్దామని అనుకున్నాం. బిజినెస్, థియేటర్ల పరంగా అన్నీ లెక్కలేసుకుని ఇప్పుడు వస్తున్నాం. ఒకరి నమ్మకాల్ని ఇంకొకరి మీద రుద్దితే ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో ఈ సినిమాలో చూపించాం. కామన్‌మేన్ పాత్రల్ని పోషిస్తే ఎక్కువ మందికి రీచ్ అవుతుందని నా నమ్మకం. 'మల్లేశం' అయినా, 'సారంగపాణి' అయినా మన చుట్టుపక్కనే చూస్తాం. వారి జర్నీ చాలా పెయిన్ ఫుల్‌గా ఉంటుంది. మల్లేశం, బలగం, కోర్ట్, సారంగపాణి ఇలా అన్నీ కూడా మన చుట్టూనే చూస్తుంటాం. ఇందులో జాతకాల్ని నమ్మే ఓ కుర్రాడి పాత్రను పోషించా. ఇంద్రగంటి కామెడీ టైమింగ్ చాలా బాగుంటుంది. ఈ చిత్రం, అందులోని నా పాత్ర అందరికీ నచ్చుతుందని భావిస్తున్నా' అని కథానాయకుడు ప్రియదర్శి అన్నారు. శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణప్రసాద్ నిర్మాణంలో మోహనకృష్ణ ఇంద్రగంటి తెరకెక్కించిన చిత్రం 'సారంగపాణి జాతకం'. ప్రియదర్శి, రూపా కొడువయూర్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈనెల 25న ఈ సినిమా విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా మీడియాతో ప్రియదర్శి మాట్లాడారు. వెన్నెల కిశోర్, వైవా హర్ష, నరేష్, అవసరాల శ్రీనివాస్ తదితరులు నటించారు.



# రంగంలోకి బడా బ్యానర్?

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో భారీ ప్రాజెక్ట్ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఎన్టీఆర్, నీల్ మూవీపై అభిమానులతో పాటు సినీ సర్కిల్స్‌లోనూ భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇక ఈ సినిమాతో బాక్సాఫీస్ దగ్గర సరికొత్త రికార్డులు క్రియేట్ కావడం ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్ అత్యంత భారీ బడ్జెట్‌తో ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ మొదలుపెట్టిన ఈ సినిమాలో ఎన్టీఆర్ మంగళవారం నుంచి షూటింగ్‌లో చేరారు. కాగా ఇప్పుడు ఈ చిత్రంలోకి ప్రముఖ నిర్మాణ సంస్థ టి సిరీస్ కూడా వచ్చి సినిమా కోసం భారీ బడ్జెట్ కేటాయించనుంది. ప్రతిఫలంగా ఈ చిత్రానికి సంబంధించిన నాన్ థియేట్రికల్ రైట్స్‌తో పాటు ఈ సినిమాలో షేర్ కూడా టిసిరీస్ తీసుకోనుందట. భారీ యాక్షన్ సీక్వెన్స్‌తో ఎన్టీఆర్ ఈ చిత్ర షూటింగ్ ప్రారంభించాడు. ఇక ఈ సినిమాకు 'డ్రాగన్' అనే టైటిల్‌ను మేకర్స్ ఫిక్స్ చేయాలని చూస్తున్నారు. వచ్చే ఏడాది వేసవిలో ఈ సినిమాను రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.



# రివ్యూలపై కుండబద్దలుకొట్టిన నాని

టాలీవుడ్లో బాక్సాఫీస్ స్లంప్ వచ్చినపుడల్లా.. నిర్మాతల దృష్టి రివ్యూల మీద పడుతోంది. సినిమాలు దెబ్బ తినడానికి రివ్యూలే కారణమంటూ వాటి మీద పడిపోతున్నారు. ఓటీటీల విప్లవం తర్వాత ప్రేక్షకుల ఆలోచన తీరు మారిపోయి.. థియేటర్లకు రావడం తగ్గిపోయిన మాట వాస్తవం. నిర్మాతలు డిజిటల్ ఆదాయం మీద ఆశతో థియేట్రికల్ రిలీజ్, ఓటీటీ రిలీజ్‌కు మధ్య అంతరాన్ని అంతకంతకూ తగ్గించేస్తున్నారు. ఓటీటీలకు అలవాటు పడ్డ ప్రేక్షకులు థియేటర్లకు అంత తేలిగ్గా కదలట్లేదు. వాళ్లను ఎగ్జైట్ చేసే సినిమా వస్తేనే థియేటర్ల వైపు చూస్తున్నారు. అది కూడా రివ్యూలు, టాక్‌ను బట్టే టికెట్లు కొంటున్నారు. వాస్తవం ఇదైనప్పటికీ.. థియేటర్లు ఖాళీ అవుతుండడానికి రివ్యూలు కారణమంటూ వాటిని ఆపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. సినిమా రిలీజైన కొన్ని రోజుల వరకు రివ్యూలు బయటికి రాకుండా నిబంధన తేవాలనే వాదన వినిపిస్తోంది. లేటెస్ట్‌గా కూడా టాలీవుడ్లో దీని మీద ఒక మీటింగ్ జరిగినట్లు చర్చ జరుగుతోంది. ఇలాంటి టైంలో రివ్యూల మీద హీరో కమ్ ప్రొడ్యూసర్ నాని తన అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పేశాడు. రివ్యూలను ఎవరు ఆపగలరని నాని ఓ ఇంటర్వ్యూలో ప్రశ్నించడం విశేషం. రివ్యూలు కొన్ని రోజులు ఆగడం అన్నది జరగదని నాని స్పష్టం చేశాడు. ఒక రోజు ఆగొచ్చు.. రెండు మూడు రోజులు ఆగొచ్చు కానీ.. రివ్యూలు పూర్తిగా ఆగవని నాని అన్నాడు. మన చిన్నతనంలో అంటే వెంటనే రివ్యూలు బయటికి రావడానికి స్కోప్ లేకపోయిందని.. అందుకు మీడియం లేదని.. కానీ ఇప్పుడు సోషల్ మీడియా కాలంలో రివ్యూలు ఎలా ఆగుతాయని నాని అన్నాడు. ఎవరిని ఆపుతారు.. ఎందుకు ఆపుతారు.. ఎలా ఆపుతారు అని నాని ప్రశ్నించాడు. ఐతే రివ్యూలు రాసే వాళ్లకు నాని ఒక సలహా ఇచ్చాడు. ఫలానా సీన్ లేదా సినిమా మాకు నచ్చలేదు అని చెప్పాలి కానీ.. ఇది ఆడదు అని డిసైడ్ చేయొద్దు అని నాని విన్నవించాడు. సినిమా డిజాస్టర్ అని కూడా తొలి రోజే డిసైడ్ చేయొద్దని.. వారం పది రోజుల పాటు సినిమాను ఎవరూ చూడకపోతే అప్పుడు నిర్ణయించొచ్చని నాని అన్నాడు. ఫేస్‌బుక్‌లో, ట్విట్టర్లో ఎవరో సినిమా చూస్తే తలనొప్పి వచ్చేసిందని అంటుంటారని.. అలా మీడియా కూడా రాస్తోందని.. అది తప్పని నాని అభిప్రాయపడ్డాడు.



# అది గాడ్ గిఫ్ట్ అని భావిస్తాను

నందమూరి కళ్యాణ్ రామ్ ఎమోషనల్ బ్లాక్ బస్టర్ అర్జున్ సన్నాఫ్ వైజయంతి. ఈ చిత్రంలో లేడీ సూపర్ స్టార్ విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో నటించారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. తాజాగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన ఈ మూవీ అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించి సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా విజయశాంతి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ "ఈ సినిమాలో పోలీస్ ఆఫీసర్‌గా, తల్లిగా చాలా విరామం తర్వాత ఒక పవర్ ఫుల్ పాత్ర చేయడం జరిగింది. ప్రజలు రాములమ్మని విజయశాంతిని ఎలాంటి పాత్రలో చూడాలని అనుకున్నారో ఈ సినిమాతో అది ఫుల్ ఫిల్ అయ్యింది. ఇప్పుడు యాక్షన్ అనేది ఒకరకంగా నాకు ఛాలెంజ్. కానీ నేను చేశాను. యాక్షన్‌ను అందరూ ప్రశంసిస్తున్నారు. సినిమాలో అందరూ వారి పాత్రలని అద్భుతంగా చేశారు. అందుకే సినిమాకి అద్భుతమైన ఫలితం వచ్చింది. ఈ సినిమాలో తల్లితండ్రులు కొడుకుల బంధాన్ని బలంగా చూపించడం జరిగింది. ఈ కథని దర్శకుడు పర్ఫెక్ట్‌గా హ్యాండిల్ చేశారు. మంచి సినిమా చేశామనే తృప్తి వందశాతం వుంది. చాలామంది మహిళలు ఫోన్ చేసి సినిమా అద్భుతంగా వుంది, మదర్ అండ్ సన్ ఎమోషన్ కట్టిపడేసిందని చెబుతుంటే చాలా ఆనందంగా అనిపించింది. పరీక్షల వలన కొందరు చూడలేకపోయారని నాకున్న సమాచారం. బుధవారం అందరం వెళ్తామని చెబుతున్నారు. దీంతో ప్రేక్షకాదరణ ఇంకా అద్భుతంగా ఉండబోతోంది. ఈ సినిమా క్లైమాక్స్ విన్నప్పుడు నేను చాలా షాక్ అయ్యాను.

# కంటెంట్ బాగుందన్నారు...



ఇటీవలే విడుదలైన కేసరి చాప్టర్ 2కి యునానిమస్ గా పాజిటివ్ రివ్యూలు వచ్చాయి. మూడుకు తక్కువ రేటింగ్స్ దాదాపుగా ఎవరూ ఇవ్వలేదు. అందరూ చాలా బాగుందన్నారు. కట్టి పడేసిందని ప్రశంసలు గుప్పించారు. అక్షయ్ కుమార్ కు చాలా కాలం తర్వాత పెద్ద హిట్టు దొరికిందని ఫ్యాన్స్ సంబరపడ్డారు. తీరా చూస్తే వసూళ్లు మాత్రం ఆ స్థాయిలో లేకపోవడం ట్రేడ్ పండితులను ఆందోళనకు గురి చేస్తోంది. ఇప్పటిదాకా నలభై కోట్ల మార్కు అందుకోవడానికే నానా ప్రయాస పడిన కేసరి 2 ఫైనల్ రన్ అయ్యేలోపు వంద కోట్లను దాటుతుందానేది పెద్ద పజిల్ గా మారింది. ఎందుకంటే కలెక్షన్ల లో అనూహ్యమైన పికప్ లేదు.జలియన్ వాలా బాగ్ ఉదంతాన్ని తీసుకుని దాని వెనుక నిజాలను ప్రేక్షకులకు పరిచయం చేసే ప్రయత్నం గొప్పగానే కుదిరింది కానీ సగటు మాస్ ఆడియన్స్ కు కనెక్ట్ అయ్యే ఎలిమెంట్స్ లేకపోవడంతో కేసరి 2 ప్రభావం మల్టీప్లెక్సుల్లోనే ఎక్కువ కనిపించింది. సింగల్ స్క్రీన్లలో కలెక్షన్లు ఆశాజనకంగా లేవని బయ్యర్లు వాపోతున్నారు. ఛావా, పుష్ప 2 అంత కాకపోయినా కనీసం వాటిలో సగం పెర్ఫార్మ్ చేసినా కేసరి 2ని బ్లాక్ బస్టర్ కింద లెక్కేసుకోవచ్చు. నూటా యాభై కోట్ల బడ్జెట్ కు బ్రేక్ ఈవెన్ కావాలంటే కనీసం వంద కోట్ల షేర్ రావాలి. అది జరగాలంటే స్త్రీ 2 లాగా రోజు రోజుకు బాక్సాఫీస్ గ్రాఫ్ పెరుగుతూ పోవాలి. ఇది అక్షయ్ కుమార్ బ్యాడ్ లక్కని చెప్పాలి. బాలేని సినిమా ఆడకపోతే ఇబ్బంది లేదు. కానీ అందరూ మెచ్చుకున్నవి సైతం ఇలా ఎదురీదుతూ ఉంటే ఆందోళన కలుగుతుందిగా. ప్రమోషన్లు ఆశించిన స్థాయిలో చేయకపోవడం ఓపెనింగ్స్ మీద కొంత ప్రభావం చూపించింది.

# మహేష్ బాబుకు ఈడీ నోటీసులు

ప్రముఖ సినీ హీరో మహేష్‌బాబుకు ఎన్‌ఫర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 27వ తేదీన విచారణకు హాజరు కావాలని నోటీసులో పేర్కొంది. సాయి సూర్య డెవలపర్స్, సురానా ప్రాజెక్టు కేసులకు సంబంధించి మహేష్ బాబుకు ఈడీ నోటీసులిచ్చింది. ఆ రెండు సంస్థలకు మహేష్ ప్రచారకర్తగా ఉన్నారు. పెట్టుబడులు పెట్టడానికి ఆయన ఇన్‌ఫ్లూయెన్స్ చేశారనే అభియోగం పై ఈడీ ఈ నోటీసులను జారీ చేసింది. మహేష్‌బాబుకు సంస్థలు చెల్లించిన పారితోషికంపై ఈడీ అధికారులు ఆరా తీయనున్నారు. గతంలో సాయిసూర్య డెవలపర్స్ అనే సంస్థకు ప్రచారం చేశారు మహేష్ బాబు. ఆ కంపెనీతో పాటు, దానికి అనుబంధంగా ఉన్న సురానా గ్రూప్ కంపెనీపై తాజాగా ఈడీ దాడులు నిర్వహించింది. అందులో మహేష్ కు ఇచ్చిన మనీ వివరాల్ని గుర్తించింది. వీటిపై ప్రశ్నించేందుకు మహేష్‌కు నోటీసులిచ్చింది ఈడీ. తాజా సమాచారం ప్రకారం.. ఈ కంపెనీకి ప్రచారం కల్పించడానికి మహేష్ బాబు 5.9 కోట్ల రూపాయలు తీసుకున్నారని సమాచారం. ఇందులో కొత్త మొత్తాన్ని మహేష్ కు ఆన్ లైన్ ట్రాన్స్‌ఫర్ చేశారు. దీనిపై ఎలాంటి వివాదం లేదు. మిగతా మొత్తాన్ని క్యాష్ రూపంలో అందించారనీ, దీనిపై ఈడీకి కొన్ని అనుమానాలున్నట్టు తెలుస్తోంది. సాయిసూర్య డెవలపర్స్, సురానా గ్రూప్ ఎన్నో అవకతవకలకు పాల్పడినట్టు ఈడీ గుర్తించింది.

# ప్రవస్థి ఆరోపణలపై సునీత స్పందన

ప్రవస్థి అనే యువ సింగర్.. ఈటీవీలో వచ్చే లెజెండరీ మ్యూజిక్ ప్రోగ్రాం పాడుతా తీయగాలో తనకు జరిగిన అన్యాయంపై తీవ్ర ఆరోపణలు చేయడం చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. సంగీత దర్శకుడు కీరవాణి, గేయ రచయిత చంద్రబోస్, గాయని సునీత తనపట్ల వివక్ష చూపించారని.. తనను టార్గెట్ చేశారని.. షో నిర్వాహకులు సైతం తనను ఇబ్బంది పెట్టారని ఆమె అనేక ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలపై ఇప్పుడు సింగర్ సునీత స్పందించింది. లేని పోని విషయాలను ప్రవస్థి తనకు ఆపాదించుకుని ఫీలవుతోందని అన్నారు. ప్రవస్థిని తానెంతో బాగా చూసుకున్నట్లు ఆమె చెప్పారు. ప్రవస్థీ.. బాల్యంలో నేనూ నిన్ను ముద్దు చేశా. ఈ వయసులో అలా చేస్తే బాగుండదు కదా? ఎవరూ బాగా పాడినా మేం లీనమై భావోద్వేగానికి గురవుతుంటాం. నువ్వు అన్ని ఎపిసోడ్స్ చూడలేదనుకుంటా. మా గురించి చర్చించే స్థాయికి వెళ్లినందుకు అసంతృప్తిగా ఉంది. నువ్వు ఎన్నో పోటీల్లో పాల్గొన్నావు కదా? వాటిలో ప్రాసెస్ ఎలా ఉంటుందో నీకు తెలియదా? సంగీతం విషయంలో ఛానళ్లకు పరిమితులుంటాయి. కాబట్టి అన్ని పాటలూ పాడే అవకాశం ఉండదు. రైట్స్ ఉన్నవి మాత్రమే పాడాలి. ప్రతి విషయానికీ నువ్వు అప్సెట్ అయిపోతావు. అమ్మ



స్థానంలో నేను అర్థం చేసుకోగలను. వేరే వాళ్లను నేను ఇష్టపడుతున్నా అంటున్నావు. కానీ నువ్వు తప్ప ఎవ్వరూ నాతో ఆల్బమ్స్‌లో పాడలేదు. నిన్నే నేను ఎందుకు ఎంపిక చేసుకున్నాను? నేను కూడా పెళ్లి వేడుకల్లో పాడుతుంటా. అనిరుధ్ రవిచందర్ సైతం వెడ్డింగ్ ఈవెంట్లలో పాడారు. నువ్వు అక్కడ పాడావని వివక్ష చూపించడం ఏంటని స్పందించారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# సన్‌రైజర్స్‌ను చిత్తుచేసిన ముంబయి

## రోహిత్ నుంచి 9 ఏళ్ల తర్వాత ప్రత్యేక రికార్డు

ఐపీఎల్ 18 సీజన్ను పేలవంగా ఆరంభించిన ముంబయి ఇండియన్స్ క్రమంగా జోరందుకుంటోంది. తొలి ఐదు మ్యాచ్లో ఒకే విజయం సాధించిన ఆ జట్టు.. ఇప్పుడు వరుస విజయాలతో దూసుకుపోతోంది. ఇక తొలి మ్యాచ్ను విజయంతో ప్రారంభించిన హైదరాబాద్ వరుస ఓటములతో ఢీలా పడింది. తాజాగా ఉప్పల్ వేదికగా సన్రైజర్స్ హైదరాబాద్ తో జరిగిన మ్యాచ్లో ముంబయి 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సన్రైజర్స్‌ను 143/8కి కట్టడి చేసిన హార్దిక్ సేన.. అనంతరం 15.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి అలవోకగా లక్ష్యాన్ని ఛేదించింది. రోహిత్ శర్మ (70; 46 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సు) మరోసారి చెలరేగి వరుసగా రెండో అర్ధ శతకం బాదాడు. ఐపీఎల్లో రోహిత్ 9 ఏళ్ల తర్వాత వరుసగా రెండు హాఫ్ సెంచరీలు చేయడం విశేషం. సూర్యకుమార్ యాదవ్ (40*: 19 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్ లు) దూకుడుగా ఆడాడు. రికెల్టన్ (11), విల్ జాక్స్ (22) పరుగులు చేశారు. సన్రైజర్స్ బౌలర్లలో జయదేవ్ ఉనద్కత్, జీషాన్ అన్సారీ, ఎషాన్ మలింగ తలో వికెట్ తీశారు. ముంబయికి ఇది వరుసగా నాలుగో విజయం కాగా.. ఓవరాల్గా ఐదోది. ఈ మ్యాచ్లో 26 బంతులు మిగిలుండగానే గెలిచిన ముంబయి నెట్రన్రేట్ను గణనీయంగా మెరుగుపర్చుకుని పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకింది.

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన సన్రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 143 పరుగులే చేసింది. ఇన్నింగ్స్ ఆరంభం నుంచే హైదరాబాద్కు వరుస షాక్లు తగిలాయి. టాప్ ఆర్డర్ ఆటగాళ్లలో ఒక్కరు కూడా రెండంకెల స్కోరు చేయలేదు. ట్రావిస్ హెడ్ నాలుగు బంతులు ఎదుర్కొని డకౌట్ కాగా.. అభిషేక్ శర్మ (8) పరుగులకే వెనుదిరిగాడు. ఇషాన్ కిషన్ (1), నితీశ్ కుమార్ రెడ్డి (2) కూడా ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. దీంతో 13 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయిన హైదరాబాద్ను హెన్రిచ్ క్లాసెన్ (11; 44 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్), అభినవ్ మనోహర్ (43; 37 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సు) ఆదుకున్నారు. ఈ జోడీ ఆరో వికెట్కు 99 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. ముంబయి బౌలర్లలో ట్రెంట్ బౌల్ట్ (4/26), దీపక్ చాహర్ (2/12)వ విజృంభించారు. జస్ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్య చెరో వికెట్ పడగొట్టారు.





# ఎ గ్రేడ్‌లో రోహిత్, కోహ్లి

## 34మంది ఆటగాళ్లతో బిసిసిఐ కాంట్రాక్టు

టీమిండియా క్రికెటర్ల వార్షిక కాంట్రాక్టు జాబితాను భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు (బిసిసిఐ) సోమవారం వెల్లడిరచింది. 202425ఏడాదికి బిసిసిఐ ప్రకటించిన కాంట్రాక్ట్ జాబితాలో మొత్తం 34మంది ఆటగాళ్లకు చోటు దక్కింది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మతోపాటు విరాట్ కోహ్లి, బుమ్రా, జడేజాకు టాప్ గ్రేడ్‌లో చోటు లభించింది. ఎం గ్రేడ్‌లో నలుగురు, గ్రేడ్‌ఎలో ఐదుగురు, గ్రేడ్‌బిలో ఐదుగురు ఆటగాళ్లకు చోటు దక్కింది. కేటగిరిసిలో అత్యధికంగా 19మంది క్రికెటర్లు ఉన్నారు. గత ఏడాది బిసిసిఐ కాంట్రాక్ట్ జాబితాలో చోటు కోల్పోయిన శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ కూడా ఈ ఏడాది కాంట్రాక్టు జాబితాలో చోటు దక్కింది. దేశవాళీ క్రికెట్‌కు దూరంగా ఉన్న కారణంగా శ్రేయస్ అయ్యర్‌కు గ్రూప్ బిలో, అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పి రంజీట్రోఫీ టోర్నీకి దూరంగా ఉన్న కారణంగా ఇషాన్ కిషన్‌కు గ్రూప్‌సిలో చోటు లభించింది. గత ఏడాది గ్రూపు ఎలో ఉన్న రిషబ్ పంత్, అంతర్జాతీయ క్రికెట్‌కు ఇటీవల గుడ్‌బై చెప్పిన రవిచంద్రన్ అశ్విన్‌లకు బిసిసిఐ ఈసారి కాంట్రాక్ట్ జాబితాలో చోటు కల్పించలేదు. హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, అభిషేక్ శర్మ, నితీశ్ కుమార్ రెడ్డిలకు గ్రేడ్‌సిలో చోటు దక్కింది. బ్యాటింగ్ ఆల్‌రౌండర్ అభిషేక్ శర్మ జులై 2024లో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసి 17టి20లు ఆడాడు. ఇక నితీశ్ రెడ్డి 2024 అక్టోబర్‌లో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసి ఐదు టెస్టుల్లో 298పరుగులు, నాలుగు టి20ల్లో 80పరుగులు చేశాడు. స్పిన్ సంచలనం వరణ్ చక్రవర్తి 18అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో 4వన్డేలు, 12టి20లు ఆడాడు. హర్షిత్ రాణా 2024 నవంబర్‌లో అరంగేట్రం చేసి రెండు టెస్టులు, 5వన్డేలు, 2టి20లు ఆడాడు. ఇక ఆకాశ్ దీప్ జులై 2024లో అరంగేట్రం చేసి 7టెస్టుల్లో 15వికెట్లు పడగొట్టాడు. బిసిసిఐ ఆటగాడికి కాంట్రాక్ట్ జాబితాలో చోటు కల్పించాలంటే ఏడాదిలో 3టెస్టులు, 8వన్డేలు, 10 టి20లో తప్పనిసరిగా ఆడాల్సి ఉంది. అక్టోబర్ 1, 2024 నుంచి సెప్టెంబర్ 30, 2025వరకు బిసిసిఐ నిబంధనల ప్రకారం వీరంతా క్రికెట్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది.

చెన్నై టీమ్‌లో గెలవాలనే

# కసి కనిపించడం లేదు


ఐపిఎల్ సీజన్ 2025లో వరుస ఓటముల తో సతమతమవుతున్న చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్‌కె)పై ఆ జట్టు మాజీ ఆటగాడు సురేశ్ రైనా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించాడు. చెన్నై ఇలాంటి చెత్త ప్రదర్శన చేస్తుందని తాను ఊహించలేక పోయానన్నాడు. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో బలంగానే ఉన్నా వరుస ఓటములు ఎదురు కావడం బాధించే అంశమన్నాడు. ఆటగాళ్లలో గెలవాలనే కసి కనిపించడం లేదన్నాడు. ఏ మ్యాచ్‌లోనూ చెన్నై తన స్థాయికి తగ్గ ఆటను కనబరచలేక పోయిందన్నాడు. కెప్టెన్ మారినా జట్టు ఆట తీరులో ఏమాత్రం మార్పులేదన్నాడు. ఇతర జట్ల ఆటగాళ్లు సర్వం ఒడ్డి పోరాడుతుంటే



సన్‌రైజర్స్ టీమ్‌లో అది కొరవడిరదన్నాడు. స్టార్ క్రికెటర్లు జట్టులో ఉన్నా పెద్దగా ప్రయోజనం కనిపించడం లేదన్నాడు. జట్టు యాజమాన్యం కూడా ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని నింపక పోవడం బాధగా ఉందన్నాడు. ఇప్పటికైనా చెన్నై ఆటగాళ్ల ఆట తీరులో మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైనా పేర్కొన్నాడు.

# రూటు మార్చిన టీమిండియా మాజీ కెప్టెన్


భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ 2021లో తొలిసారిగా ఐసీసీ క్రికెట్ కమిటీ ఛైర్మన్ అయ్యాడు. ఈ ఏడాది ఆ పదవికి తిరిగి ఎన్నికయ్యాడు. 2021 సంవత్సరంలో అనిల్ కుంబ్లే స్థానంలో గంగూలీ ఈ పాత్రలో నియమితులయ్యారు. ఇటీవలే ఐసీసీ పురుషుల క్రికెట్ కమిటీ ఛైర్మన్‌గా తిరిగి నియమితులైన సౌరవ్ గంగూలీకి ఇప్పుడు రూ.125 కోట్లు అందనున్నాయి. అతను తన కొత్త ఒప్పందంతో ఈ డబ్బును పొందనున్నాడు. దీంతో 'దాదాగిరి'ని వదులుకోవలసి వస్తోంది. సౌరవ్ గంగూలీ హోస్ట్ చేసిన బెంగాలీ క్విజ్ షో పేరు 'దాదాగిరి'. ఓ నివేదిక ప్రకారం, గంగూలీ స్టార్ జల్షాతో రూ.125 కోట్ల ఒప్పందంపై సంతకం చేసినట్లు తెలుస్తోంది. బెంగాలీ టెలివిజన్‌లో 'దాదాగిరి' అనే క్విజ్ షోను నిర్వహించిన తర్వాత, సౌరవ్ గంగూలీ బెంగాల్‌లోని ప్రతి ఇంటికి చేరాడు. నివేదిక ప్రకారం, ఇప్పుడు స్టార్ జల్సా అతని ప్రజాదరణను క్యాష్ చేసుకోవాలనుకుంటోంది. ఎందుకంటే, గంగూలీతో 4 సంవత్సరాల ఒప్పందంపై రూ.125 కోట్లకు సంతకం చేసింది. ప్రతిగా, గంగూలీ బిగ్ బాస్ బంగ్లాకు హోస్ట్‌గా వ్యవహరించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. అంతే కాకుండా, ఆ ఛానెల్ కొత్త క్విజ్ షోను కూడా తీసుకురాబోతోందంట. ఈ రెండు షోలు వచ్చే ఏడాది నుంచి ప్రసారం కానున్నాయి. వీటి నిర్మాణ పనులు జులై 2025 నుంచి ప్రారంభమవుతాయి. ఆ నివేదికలో, సౌరవ్ గంగూలీ తన కొత్త ఒప్పందంతో సంతోషంగా ఉన్నానని చెప్పినట్లు పేర్కొన్నారు. స్టార్ జల్షాతో అనుబంధం కలిగి ఉండటం ఆయనకు సంతోషంగా ఉంది. తాను, స్టార్ జల్షా ఇప్పుడు కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తామని, ఇది నాన్‌ఫిక్షన్ కార్యక్రమాలపై దృష్టి సారిస్తుందని ఆయన అన్నారు. క్రికెట్‌కు అతీతంగా ప్రజలతో కనెక్ట్ అవ్వడం తనకు ఎప్పుడూ ఇష్టమని గంగూలీ అన్నారు. స్టార్ జల్షాతో ఈ అవకాశం మరింత లభిస్తుంది. ప్రజలను ప్రభావితం చేసిన నిజ జీవిత కథలను ఎదుర్కొనే అవకాశం లభిస్తుందని తెలిపారు. భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ 2021లో తొలిసారిగా ఐసీసీ క్రికెట్ కమిటీ ఛైర్మన్ అయ్యాడు. ఈ ఏడాది ఆ పదవికి తిరిగి ఎన్నికయ్యాడు. 2021 సంవత్సరంలో అనిల్ కుంబ్లే స్థానంలో గంగూలీ ఈ పాత్రలో నియమితులయ్యారు.



# నూతన దంపతులకు మాజీ ఎంపీ నామ, మాజీ ఎమ్మెల్యే సండ్ర ఆశీస్సులు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

బుధవారం నాడు ఖమ్మం లో జరిగిన శుభ కార్యాల్లో బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. అందులో భాగంగా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ముదిరెడ్డి వీరారెడ్డి-స్వరూపల కుమార్తె సింధు వివాహం, హన్మకొండ వాస్తవ్యులు అక్కటి రాజేందర్ రెడ్డి-సంఘవిల కుమారుడు కార్తీక్ రెడ్డితో జరిగింది. ఈ వేడుకకు హాజరైన నామ నాగేశ్వరరావు, సండ్ర వెంకట వీరయ్య నూతన దంపతులను ఆశీర్వదించారు. వారితో పాటు తాళ్లూరి జీవన్ కుమార్, గొడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాదరావు, పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# వేసవి కాలంలో త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి

- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
- **ప్రతి జన ఆవాసానికి పూర్తి స్థాయిలో త్రాగునీటి సరఫరా జరగాలి**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**



వేసవి కాలంలో త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా పటిష్ఠ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ అన్నారు.

బుధవారం ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా, ఇంకుడుగుంతల నిర్మాణం పై అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్, ఇంటింటికి త్రాగునీటి సరఫరాలో భాగంగా చేపట్టిన పనులు, ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతున్న ఆవాసాలు, వాటర్ సోర్స్, ఇబ్బందులు, పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, క్లియర్ చేసిన దరఖాస్తుల ఫాలోఅప్ తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వేసవి కాలంలో ఎక్కడ త్రాగునీటి సరఫరా కొరత రాకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎక్కడ త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడవద్దని కలెక్టర్ తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా వేసవి కాలంలో ప్రతి జన ఆవాసానికి పూర్తి స్థాయిలో త్రాగునీటి సరఫరా జరగాలని, దీనికి అనుబంధంగా ఎక్కడ ఇబ్బందులు రాకుండా ముందుగానే చెక్ చేసి పెట్టుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా తప్పనిసరిగా ఉండాలని, అవసరమైన చోట తాత్కాలిక ప్రత్యామ్నాయ పనులు చేపట్టాలని అన్నారు. త్రాగునీరు సరఫరా సమయపాలనంగా ఇచ్చే విధంగా సిబ్బంది పనిచేయాలన్నారు. ప్రతి కమర్షియల్ భవనాలు, అపార్ట్మెంట్, వ్యాపార సముదాయాలు, ఇంటి ప్రక్కన ఖాళీ స్థలం ఉన్న వారు ఇంకుడుగుంతల ఏర్పాటును తప్పనిసరిగా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తమ పరిధిలో వార్డ్ ఆఫీసర్లు ప్రతి ఇంటిని సందర్శించి ఇంకుడుగుంతల నిర్మాణం పై అవగాహన కల్పించాలన్నారు. ఇంకుడు గుంతల ద్వారా వర్షపు నీటిని భూగర్భజలాలుగా మారుస్తూ నీటి నిల్వలను మెరుగుపరచవచ్చని అన్నారు. దోమల వ్యాప్తి తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, పబ్లిజ్ హెల్త్ ఇఇ రంజిత్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ హక్కుల నమోదు ప్రక్రియ కోసం రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి..

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు,:**



భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

బుధవారం జిల్లా కలెక్టర్ నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం సందర్శించారు. భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ మండలం నేలకొండపల్లిలో రెవెన్యూ సదస్సుల నిర్వహణలో భాగంగా బుధవారం వరకు గ్రామాలలో ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సుల నుంచి స్వీకరించిన దరఖాస్తుల స్థితిగతులను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు.ఇప్పటి వరకు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తు వివరాలు, ఏలాంటి భూ సమస్యలు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. భూ భారతి కొత్త చట్టం ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ చట్టం అమలు పరిధిలో శాశ్వత పరిష్కారాలకు మార్గం సూచించారు. నేలకొండపల్లి మండలంలో భూ సమస్యలు పరిష్కరించాలని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి ప్రజలకు న్యాయం చేయాలని సూచించారు. గత చట్టం కంటే కొత్త చట్టం లో మెరుగైన అంశాలు ఉన్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్డీసి, పాలేరు నియోజక వర్గ నోడల్ అధికారి ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ శ్రీనివాస్, అధికారులు, తదితరులు ఉన్నారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2013/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in